RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 54 పేజీలు: 08 శనివారం 09 ఆగస్ట్ 2025

## ప్రజలు ప్రశ్నిస్తారని వెబ్‌సైట్లు మూసేశారు



ప్రజా గొంతుక డెస్క్ తాను విడుదల చేసిన సమాచారం ఆధారంగా ప్రజలు ప్రశ్నిస్తారనే భయంతో ఎన్నికల కమిషన్ తన వెబ్‌సైట్లను మూసివేస్తోందని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ విమర్శించారు.మధ్యప్రదేశ్, రాజస్థాన్, బీహార్‌లో వైబ్‌సైట్లు మూసివేసిందని తెలిపారు. ఓట్ల చోరీపై తన విమర్శలను ఆయన పునరుద్ఘాటించారు. 'ప్రమాణం చేసి నా వద్ద ఉన్న సమాచారం ఇవ్వాలని కేంద్ర ఎన్నికల సంఘం అడుగుతోంది. నేను పార్లమెంట్ లోపల రాజ్యాంగం పట్టుకుని ప్రమాణం చేశాను' అని చెప్పారు. గతేడాది లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి, ఇసి కలిసి ప్రజల నుంచి ఓట్లను దొంగతనం చేయడానికి కుట్రలు పన్నాయని చెప్పారు.

## క్యాన్సర్ రోగులకు బిగ్ రిలీఫ్..





ప్రజా గొంతుక డెస్క్ కరోనాకి ఎలాగైతే ప్రపంచంలోనే ముందుగా టీకా తయారు చేసిందో అలానే రష్యా గమేలియా ఇన్ స్టిట్యూట్ క్యాన్సర్ కి కూడా వ్యాక్సిన్ తయారు చేసింది. దానిపై హ్యూమన్ ట్రయల్స్ కూడా ప్రారంభించబోతున్నట్లు ప్రకటించింది. ప్రాణాంతక వ్యాధుల్లో ఒకటిగా క్యాన్సర్ అని చెప్పొచ్చు. దీని బారిన పడితే కోలుకోవడం అంత ఈజీ కాదు. అయితే, క్యాన్సర్ ట్రీట్ మెంట్ ఇక మీదట మరింత సులభతరం కానుంది. పైసా ఖర్చు పెట్టకుండానే క్యాన్సర్ బారి నుంచి బయటపడొచ్చు.స్పుత్నిక్ -వీ ని ఎలాగైతే మెసెంజర్ ఆర్ఎన్ఏ నుంచి టీకా తయారు చేసిందో అలానే ఇది కూడా ఎంఆర్ఎన్ ఏ నుంచే మెలనోమా వ్యాక్సిన్ తయారు చేసింది. ఈ టీకా క్యాన్సర్ ట్రీట్ మెంట్ చరిత్రలోనే ఒక అద్భుతంగా సంస్థ డైరెక్టర్ అలెగ్జాండర్ గింట్స్ బర్గ్ అభివర్ణించారు. ప్రతి వ్యక్తి జెనెటిక్ ప్రొఫైల్ ఆధారంగా క్యాన్సర్ కణతులపై ఈ టీకా పని చేస్తుందని చెప్పారాయన




## దోస్త్ రిపోర్టింగ్ గడువు 12 వరకు పెంపు

ప్రజా గొంతుక డెస్క్ డిగ్రీ కోర్సుల్లో సీట్లు పొందిన వారు కాలేజీల్లో రిపోర్ట్ చేసే గడువును పొడిగించినట్టు ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి శుక్రవారం తెలిపారు.ప్రత్యేక విడత కౌన్సెలింగ్‌లో సీట్లు పొందిన విద్యార్థులు 6వ తేదీ వరకూ రిపోర్టు చేయాల్సి ఉంది.దీన్ని ఈ నెల 12 వరకూ పొడిగించారు. స్పాట్ అడ్మిషన్ల గడువును కూడా 14వ తేదీ వరకూ పెంచినట్టు తెలిపారు. వర్షాల కారణంగా విద్యార్థులు ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్టు ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి చెప్పారు

## పేదోడి కళ్లల్లో ఆనందం చూడాలి



ప్రజా గొంతుక డెస్క్ పేదోడి కళ్లల్లో ఆనందం చూడడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం.. పేదల ప్రభుత్వమని, సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో పేదల అభివృద్ధి, సంక్షేమానికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కోసం గత ప్రభుత్వంలో ప్రజాధనాన్ని ఖర్చు చేసి పేదల కల, ఆశలను నెరవేర్చలేదని విమర్శించారు. రానున్న మూడేళ్లలో రాష్ట్రంలో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లను నిర్మించే లక్ష్యంతో పభ్రుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. గత ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా సుమారు 17 లక్షల పాత కార్డులు ఉండగా, ఆరు లక్షల కొత్తగా రేషన్ కార్డులు అందించామన్నారు. శ్రావణ శుక్రవారం రోజు 592 మంది మహిళలకు ఇళ్ల పట్టాలు ఇవ్వడం సంతోషంగా ఉందని ఆయన అన్నారు

## 30,000 కోట్ల సబ్సిడీకి కేంద్రం ఆమోదం

ప్రజా గొంతుక డెస్క్ కేంద్ర కేబినెట్ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలలో ముఖ్యంగా మధ్యతరగతి వర్గాలు, మహిళలకు ఉపశమనం కలిగించే చర్యలు ఉన్నాయి. మధ్యతరగతి వర్గాలకు చౌక ధరలో ఎల్‌పీజీ అందించేందుకు 30,000 కోట్ల రూపాయల సబ్సిడీకి ప్రభుత్వం ఆమోదం తెలిపింది. గ్యాస్ ధరల్లో హెచ్చుతగ్గులు ఉన్న ప్రస్తుత భౌగోళిక రాజకీయ పరిస్థితుల్లో ఇది ఎంతో సహాయపడుతుందని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు.





## చొరబాటుదారులు కాంగ్రెస్ కు ఓటర్లు

ప్రజా గొంతుక డెస్క్ బంగ్లాదేశ్ నుంచి వచ్చిన అక్రమ చొరబాటుదారులే ప్రతిపక్ష కాంగ్రెస్-ఆర్జేడీ కూటమికి ఓటుబ్యాంకు అని కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా శుక్రవారం ఆరోపించారు.

## ఇద్దరికీ ఉరి శిక్ష విధించాలి

ప్రజా గొంతుక డెస్క్ కెసిఆర్ తో సీఎం రేవంత్ రెడ్డి కుమ్మక్కయ్యారని.. అందుకే ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్ కుటుంబానికి సీఎం క్లీన్ చిట్ ఇచ్చారని కేంద్ర మంత్రి బండి సంజయ్ విమర్శించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో అధికారులుగా ఉన్న రాధాకిషన్ రావు, ప్రభాకర్ రావు ఫోన్ ట్యాపింగ్ కు పాల్పడ్డారని.. అందుకు వారికి ఉరిశిక్ష



విధించాలని బండి సంజయ్ సంచలన డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ సిట్ కు అధికారాలు లేవని, విచారణతో కాలయాపన తప్ప ఇంకేం జరగదని అన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# గుండ్లపల్లి గ్రామంలో పండుగ సాయన్న జయంతి వేడుకలు.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, ఆగస్టు 08:మెదక్ జిల్లా. శివంపేట మండలం,గుండ్లపల్లి కాంగ్రెస్ యువ నాయకుడు ఎల్కంటి వినోద్ ముదిరాజ్ ఆధ్వర్యంలో పండుగ సాయన్న జయంతి వేడుకలు స్వసంత్ర సమరయోధుడు ముదిరాజ్ ముద్దు బిడ్డ పండుగ సాయన్న జయంతి వేడుకలు గుండ్లపల్లి గ్రామం లో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో ముదిరాజ్ పెద్దలు మరియు యువకులు బొల్ల సతయ్య, ఎలకంటి బాలయ్య, బొల్ల మత్తడయ్య, పానగరి మల్లేష్,బొల్ల సదానందం,మాస్కురి దుర్గయ,ఎలకంటి నాగరాజు, , బొల్ల శివరాజ్, మాస్కురి సత్య నారాయణ,మాస్కురి కుమార్, బొల్ల మహేష్,బొల్ల స్వామి, బొల్ల శంకర్,బిక్షపతి,మాస్కురి సురేష్,దాసు తదితరులు పాలుగోన్నారు.



# మృతుడి కుటుంబానికి సాయం అందించిన వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు

ప్రజా గొంతుక/మల్యాల మల్యాల మండలం ముత్యంపేట గ్రామానికి చెందిన బూస అంజయ్య గత నెలలో దుబాయ్ లో గుండె పోటుతో మృతి చెందాడు.వారిది నిరుపేద కుటుంబం కావడంతో ఆర్థిక ఇబ్బందులలో ఉన్నారని విషయం తెలుసుకున్న ముత్యంపేట %చీ=×% వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శుక్రవారం మృతుడి ఇంటికి వెళ్ళి పరామర్శించి కుటుంబానికి 10,000/- రూపాయలు నగదు అందించిన ఎన్ ఆర్ ఐ సభ్యులు ఈ కార్యక్రమంలో ముత్యంపేట %చీ=×% వెల్ఫేర్ అసోసియేషన్ అద్యక్షులు మద్రి మల్లేశం, సభ్యులు బొమ్మకంటి మహేష్,బాలే వంశీ, గుండెటి సంజీవ్,బాలే పరమేశ్వర్,పంజల మధు, పెరుమండ్ల శ్రీనివాస్,బాలే గణేష్, జక్కని అఖిల్ పాల్గోన్నారు.

# మావూరు రోడ్ పట్టించుకునేది ఎవరు

పాలకుల అధికారుల ఏనీ సార్లు పేపరు ప్రకటనలో వేసిన స్పందించని అధికారుల ?




నారాయణపేట జిల్లా :- మాగనూరు మండలం:- మక్తల్ ప్రతినిధి :-ప్రజ గొంతుక:- 08/08/2025మాగనూర్ మండలం గ్రామం అదవి సత్యరం లో మగనూర్ పెద్ద వాగు నుంచీ ఇసుక రిచ్ ఏర్పాటు చేయడం తో రోజుకు వందల టిప్పర్ లు సింగల్ రోడ్డుపై ఓవర్ వుసుక తొ రోడ్ ను ధ్వంసం చేస్తునాయి ఆడవి సత్యారం నుంచి వడ్వాట్ గెట్ వరకు ప్రతినిత్యం వందల సంఖ్యలో ఆయా గ్రామాల ప్రజలు మందిపాల్. కోల్పూర్. అడవిసత్యారం అమ్మ పల్లె వడ్వాట్ రైతులు వ్యవసాయ పనులకు వెలేవాలు పాఠశాలకు వెళ్లే విద్యార్థులు ప్రవేట్ ఉద్యోగులు వాహనాలపై రాకపోకలు జరుగుతుంటాయి ఇట్టి ప్రధాన రోడ్డుపై అడుగడుగున గుంతలే గుంతల మయంగా మారింది అని గ్రామస్తులు మొరపెట్టుకుంటున్నారు మక్తల్ కి రావాలన్నా పోవాలన్న వాహనదారులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు ఈ సందర్భంగా గ్రామస్తులు మా వైపు మా ఊరికి రోడ్డు వైపు ఏ ఒక్క అధికారి కూడా రోడ్డు గురించి పట్టించుకునే నాధుడే లేదని అంటున్నారు ప్రభుత్వాలు మారిన పాలకులు మారిన మా ఊరు రోడ్డు గురించి పలుమార్లు అధికారులకు చెప్పినా కూడా పట్టించుకున్న లేదు కనీసం మరమ్మత్తులు పనులు కూడా చేయలేదు గుంతల మయమైనా రోడ్డుపై ప్రతిరోజు విద్యార్థులు రైతులు వాహనాదారులు కిందపడి గాయాల పాలైన సందర్భాలు కూడా ఉన్నాయి కనుక ఇప్పటికైనా పాలకులు మా గ్రామానికి రోడ్డును మంజూరు చేయాలని తాత్కాలిక మరమ్మత్తులు పనులను చేపట్టాలని గ్రామస్తులు వాహనదారులు కోరుతున్నారు.

# ఘనంగా రాఖీ పండుగ వేడుకలు



(నల్గొండ జిల్లా ప్రతినిధి) షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: ఆగస్టు:08నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా స్థానిక కృష్ణవేణి పాఠశాలలో అన్నా చెల్లెల్లు ,అక్కా తమ్ముళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పండుగను విద్యార్థిని, విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. రాఖీ పండుగ విశిష్టత గురించి ఉపాధ్యాయులు క్లుప్తంగా వివరించారు.ఈ కార్య క్రమంలో పాఠశాల డైరెక్టర్ నిమ్మల లక్ష్మా రెడ్డి, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుని,ఉపాద్యాయులు, మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.




# క్రీడా దుస్తులు అందజేత

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- అచ్చంపేట ఎన్టీఆర్ మినీ స్టేడియంలో శుక్రవారం నిర్వహిస్తున్న టీచర్స్ ప్రీమియర్ లీగ్ 2 క్రికెట్ పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారులకు హెచ్డీఎఫ్సీ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ ఆధ్వర్యంలో క్రీడా దుస్తులను పంపిణీ చేశారు.క్రీడలతో మానసిక ఒత్తిడి తగ్గి సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే క్రీడల్లో తప్పనిసరిగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎద్మ శ్రీను యాదవ్ మాట్లాడుతూ "ఈ రోజుల్లో ఆధునిక జీవన శైలి ప్రభావంతో మానసిక, శారీరక సమస్యలు పెరుగుతున్నాయి. వాటిని నివారించేందుకు క్రీడలు గొప్ప పరిష్కారం. క్రీడలు మనిషిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయి. గెలుపోటములు సహజం. అయితే వాటిని సమానంగా స్వీకరించే క్రీడా స్ఫూర్తి ప్రతి క్రీడాకారుడిలో ఉండాలి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్డీఎఫ్సీ లైఫ్ సీనియర్ ఏజెన్సీ బిజినెస్ పార్టనర్ కర్నాటి శ్రీనివాసులు, ఉపాధ్యాయులు గోపాల్, రవికుమార్, హరీష్, జవహర్, పలువురు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# తప్పిపోయిన వృద్ధురాలిని కుటుంబ సభ్యులకు అప్పగించిన ఎస్సై

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి వరంగల్ జిల్లా నెక్కొండ మండలం గూబల నర్సమ్మ, 85 కొమరయ్య, మండలం గీసుకొండ, వంచనగిరి గ్రామానికి చెందిన నర్సమ్మ గత నాలుగు రోజుల క్రితం వారి ఇంటి నుండి తప్పిపోగా, ఆమె కొడుకు మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ లో మిస్సింగ్ కేసు పెట్టినారు, సదరు మహిళ ఈ రోజు నెక్కొండ గ్రామ శివారులోని గవర్నమెంట్ జూనియర్ కాలేజీ వెనుక ఉన్న చెలకల వద్ద అనుమానస్పదంగా తిరుగుతుండగా నెక్కొండ ఎస్సై మహేందర్ ఆమెను విచారించగా అడ్రస్ వివరాలు తెలపడంతో వారి కోడుకు గూబల విజయ్, మరియు మనుమడు అయిన గూబల ప్రేమ్ కుమార్, లను పిలిపించి వారికి అప్పగించినట్లు ఎస్సై తెలిపారు




# సామూహిక వరలక్ష్మి వ్రత కార్యక్రమం



ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్ చౌటుప్పల్ మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో శుక్రవారం రోజు మహిళా భక్తులచే సామూహిక వ్రతము కుంకుమార్చన నిర్వహించడం జరిగినది శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో 400 మంది మహిళా భక్తులు భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతము వేద పండితులు సుధాకర్ శర్మ నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో సీతారామచంద్రస్వామి దేవాలయం కమిటీ ధర్మకర్తలు సభ్యులు కామిశెట్టి చంద్రశేఖర్ గుప్తా గుర్రం వెంకటేశం వరకాల వెన్నెల రవి గౌడ్ తూర్పుంటి నరసింహ మహిళా భక్తులు చింతల విజయలక్ష్మి చింతల కర్ణా శ్రీ ఉప్పల కుసుమ వరలక్ష్మి వ్రత కార్యక్రమం సహకరించిన పూజా సామాగ్రి దాతలు గుర్రం విమల వెంకటేశం మహిళా భక్తులకు వాటర్ బాటిల్స్ దాతలు ట్రినిటీ విద్యాలయాల యజమాన్యం కే వి బి కృష్ణారావు డైరెక్టర్ కం ప్రిన్సిపాల్ డాక్టర్ మంజుల మరియు మహిళా భక్తులు భక్తులు లత దేవరపల్లి కర్ణ నిర్మల ఉప్పల దీపిక కాసాని ఐలమ్మ బద్దం స్వప్న సాధన సింగిరెడ్డి రజిత విశ్వనాధుల ఝాన్సీ బొబ్బిళ్ళ యశోద వరగంటి మమత బడుగు గౌరీశ్వరి వీరమల్ల అశ్విని చెరుకు జయలలిత దాచేపల్లి లక్ష్మి జెల్ల సుజాత మన్నే శివరాణి పెద్ది స్వాతి సోమవారం లక్ష్మి వనపర్తి పావని భక్తుల లావణ్య బాలగోని ప్రగతి రాజపేట శ్రీలత గంజి అనసూయ స్వాతి మరి దేవరాయ అర్చకులు రోహిత్ మిశ్రా తదితరులు పాల్గొన్నారు.

# ఝటైమ్ పాఠశాలలో ఘనంగా వరలక్ష్మివ్రతం, రాఖీ పండుగ వేడుకలు....



నల్లగొండ జిల్లా ప్రతినిధి :షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: ఆగస్టు:08నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం స్థానిక హాలియా టైమ్ స్కూల్లో వరలక్ష్మి వ్రతం మరియు రాఖీ పండుగను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొని, ఈ పండుగల ప్రాధాన్యం గురించి అవగాహన పొందారు.వరలక్ష్మి వ్రతం సందర్భంగా విద్యార్థులు సంప్రదాయ వస్త్రధారణలో పూజ కార్యక్రమం నిర్వహించి,లక్ష్మీదేవి ఆశీస్సులు అందరికి కలగాలని ప్రార్థించారు.రాఖీ పండుగ సందర్భంగా సోదరులు, సోదరీమణులు ఒకరికి ఒకరు రాఖీలు కట్టి,అనుబంధాన్ని పటిష్టం చేసుకున్నారు. ఉపాధ్యాయులు రాఖీ ఆచారాల వెనుక ఉన్న సాంస్కృతిక విలువలను వివరించారు.ఈ కార్యక్రమానికి స్కూల్ డైరెక్టర్ శ్రీ నరేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీమతి వర్ష మేడం,హాజరై విద్యార్థులను ప్రోత్సహించారు. సాంప్రదాయాలు, ఐక్యత, పరస్పర గౌరవం వంటి విలువలను అలవర్చుకోవాలని సూచించారు.


# ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఇంటింటికి సిపిఐ(ఎం)





(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య (మర్రిగూడ )చండూర్: ప్రజా సమస్యలపై పరిష్కారం కోసం ఇంటింటికి సిపిఐ ( ఎం) కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. శుక్రవారం చండూరు మండల కేంద్రంలో సిపిఎం మండల కమిటీ సమావేశం ఆ పార్టీ సీనియర్ నాయకులు మోగదాల వెంకటేశం అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్రం ప్రభుత్వం 11 సంవత్సరాలుగా ప్రజా సమస్యలను పరిష్కరించకుండా భావద్వేగా లను రెచ్చగొడుతూ విధ్వంస పాలన కొనసాగిస్తుందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 18 మాసాలు గడిచిన ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తుందని ఆయన అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు లేకపోవడంతో గ్రామాలలో ప్రజా సమస్యలు పరిష్కారం కావడం లేదని వెంటనే ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించి గ్రామాల్లో స్థానిక సమస్యల పరిష్కారం అయ్యే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని ఆయన అన్నారు. గత ఏడాది కాలంగా అధికారుల ఇన్చార్జి పాలనలో జవాబుదారితనం లోపించిందని, దాని ద్వారా గ్రామీణ అభివృద్ధి కుంటుపడిందని ఆయన అన్నారు. ఒకప్పుడు పల్లె వెలుగు బస్సులు మారుమూల గ్రామాల్లో బస్సులు వచ్చేవని, ఇప్పుడు మాత్రం పల్లె వెలుగు బస్సులు రాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే మారు మూలగ్రామాలకు పల్లె వెలుగు బస్సులు పునరుద్ధరించాలని ఆయన అన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అధ్యయనం చేసి వాటిపై పోరాటాలు నిర్వహించాలని, ప్రజా సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు ప్రజా పోరాటాలు నిర్వహించాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆగస్టు 12,13 కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సభలను మండల కేంద్రాల్లో, గ్రామాల్లో ఘనంగా నిర్వహించాలని ఆయన అన్నారు. క్యూబా సంఘీభావ నిధిని కార్మిక వర్గం నుండి వసూలు చేసి జిల్లా కేంద్రానికి పంపాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ, సిపిఎం సీనియర్ నాయకులు మోగుదాల వెంకటేశం, చిట్టి మల్ల లింగయ్య, కొత్తపల్లి నరసింహ, గౌసియా బేగం, రైతు సంఘం మండల కార్యదర్శిఈరటి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# పండుగ సాయన్న జయంతి ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

ప్రజా గొంతుక న్యుస్ /చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధి తంగడపల్లి లో బీసీ పొలిటికల్ జేఏసీ చౌటుప్పల్ మున్సిపల్ మరియు మండల కన్వీనర్ గట్టు మొగలయ్య ముదిరాజ్ ఆధ్వర్యంలో తెలంగాణ ముదిరాజ్ ముద్దు బిడ్డ పండగ సాయన్న జయంతి సందర్భంగా శుక్రవారం రోజున ఆ మహావీరుడి చిత్రపటానికి, ముదిరాజ్ యువకులతో కలిసి పూలమాలతో ఘన నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా గట్టు మొగలయ్య ముదిరాజ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పండగ సాయన్న జయంతిని అధికారికంగా నిర్వహించాలని, మహబూబ్ నగర్ జిల్లాకు పండగ సాయన్న జిల్లాగా పేరు ప్రకటించాలని, బీసీ వర్గీకరణలో ముదిరాజులను డి నుండి ఏ కు మార్చాలని డిమాండ్ చేయడం జరిగింది. రాష్ట్రంలో ముదిరాజులు 11 శాతం ఉన్న ఏ పార్టీల వారు రాజ్యాధికారంలో పాలనాపరంగా ముందుకు తీసుకుపోవడం లేదు, తెలంగాణ బిసి పొలిటికల్ జేఏసీ ఆధ్వర్యంలో పట్టభద్రుల శాసనమండలి సభ్యులు తీన్మార్ మల్లన్న అధ్యక్షతన వారి ప్రోత్సాహంతో పండగ సాయన్న లాగా ప్రతి ఒక్క బీసీ బిడ్డ పోరాటం చేసి రాజకీయ చైతన్యం తీసుకురావాలని, రాజకీయ అధికారం అడగడం కాదు, మనమే వేరే వాళ్లకు ఇచ్చే స్థాయికి ఎదగాలని, బీసీ పొలిటికల్ జేఏసీ ద్వారా మన ముదిరాజుల హక్కులను సాధించుటలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరడం జరిగింది .ఈ కార్యక్రమంలో బొల్లమోని శ్రీశైలం ముదిరాజ్, అన్నమోని వెంకటేష్ ముదిరాజ్, నక్క శివకుమార్ ముదిరాజ్, బొల్లమోని మధు ముదిరాజ్, నక్క నాగరాజు ముదిరాజ్, గట్టు సాయి కుమార్ ముదిరాజ్, మహిళలు బొల్లమోని గంగమ్మ, నక్క లలిత, గట్టు లక్ష్మమ్మ, అన్నమోని కళమ్మ తదితరులు పాల్గొన్నారు .



# శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయంలో గంప జాతర



ప్రజాగొంతుక ప్రతినిధి/మల్దకల్ఆదిశిలాక్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో పవిత్ర శ్రావణ మాస శనివారం సందర్భంగా శనివారం గంప జాతర జరుగుతుందని ఆలయ ఈవో సత్య చంద్రారెడ్డి తెలిపారు. ఉదయం దేవాలయంలో శ్రీ స్వామి వారి కళ్యాణం జరుగుతుందని, సాయంత్రం ఉత్సవ విగ్రహాలతో పల్లకి సేవలో దేవరగట్టు దగ్గరకు వెళ్లి పూజల అనంతరం దశమి కట్టవరకు మంగళ వాయిద్యాలతో స్వామివారి ఊరేగింపు, గంప జాతర జరుగుతుందని ఈ ఉత్సవాలకు అధిక సంఖ్యలో భక్తాదులు పాల్గొనగలరని ఆయన తెలిపారు.



# బడుగు లక్ష్మయ్య జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్ తెలుగుదేశం పార్టీ మునుగోడు నియోజకవర్గ మాజీ కోఆర్డినేటర్ చౌటుప్పల్ మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బడుగు లక్ష్మయ్య జన్మదిన వేడుకలు చౌటుప్పల్ టీడీపీ కార్యాలయంలో చేయడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో ఉన్నందుకు మరియు పార్టీకి సేవచేయడం నా పూర్వజన్మ సుకృతం అని చెప్పాడు. తెలుగుదేశం పార్టీ కోసం ఓపిక ఉన్నంతవరకు కాదు ఊపిరి ఉన్నంతవరకు తన వంతు కృషి చేస్తానని తెలియజేశారు. నా జన్మదినమున నాకు శుభాకాంక్షలు తెలియజేసిన మునుగోడు నియోజకవర్గ టీడీపీ నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మండలం పార్టీ ఉపాధ్యక్షులు నల్ల పర్వతాలు యాదవ్, చౌటుప్పల పట్టణ మున్సిపల్ అధ్యక్షుడు సుంకర జంగయ్య గౌడ్, చౌటుప్పల్ మండల ప్రధాన కార్యదర్శి వర్గాల వెంకటేష్ గౌడ్,పార్టీ సీ నియర్ నాయకులు యాట వెంకటేశం, మండల అధికార ప్రతినిధి పాశం రఘుపతి, మండల కార్య నిర్వాహ కార్యదర్శి తడక కోటేష్, పట్టణ మున్సిపల్ ప్రధాన కార్యదర్శి చిలువేరు రాజు, మండల బీసీ సెల్ అధ్యక్షులు గోవిందా చారి, మండల రైతు సెల్ అధ్యక్షులు ముత్యాల పాపిరెడ్డి, మండల ప్రచార కార్యదర్శి గోకినేని కృష్ణ తేజ, మండల కార్యవర్గ సభ్యులు చెరుకు అశోక్ గౌడ్, గ్రామ శాఖల అధ్యక్షులు సింగిరెడ్డి సురేందర్ రెడ్డి, గుర్రం నరసింహ, అంతటి కిష్టయ్య, దోర్నాల నరేందర్, సంజయ్ బాబు, మునుగోడు టిడిపి మండల అధ్యక్షులు వీరమల్ల అశోక్ గౌడ్, బొడ్డు పెళ్లి సత్తయ్య గారు మునుగోడు గ్రామ శాఖ అధ్యక్షులు సైదులు గారు మునుగోడు మండల కోశాధికారి పందుల నరసింహ గారు ప్రత్యేకంగా బడుగు లక్ష్మయ్య గారిని శాలువాతో సత్కరించినారు వీరికి కూడా ప్రత్యేక కృతజ్ఞతలు.



# పండుగ సాయన్న జయంతి నిర్వహించిన ముదిరాజ్ నేతలు

కుత్బుల్లాపూర్ ఆగస్టు 08 ( ప్రజా గొంతుక )కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం చౌరస్తాలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పండుగ సాయన్న జయంతి వేడుకలు శుక్రవారం నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... తెలంగాణ రాబిన్ హుడ్ గా ప్రజా వీరుడుగా ఆయనను కీర్తించారు అని గుర్తు చేస్తూ పండుగ సాయన్న పేద ప్రజల కోసం నిలబడి ఆధిపత్య వర్గాలపై యుద్ధం చేశారన్నారు. భారత స్వతంత్ర ఉద్యమ కాలంలో నిజాం రాజ్యంలో జరిగిన తిరుగుబాట్లు ఉద్యమాలలో ఆయన పోరాటం ఒక చరిత్ర అంతేకాకుండా ఆనాడు బహుజనుల ఐక్యత అభివృద్ధికై పండుగ సాయన్న ఆధ్వర్యంలో సహపంక్తి భోజన కార్యక్రమాలు వంటివి ఏర్పాటు చేసి బహుజన పేద ప్రజల ఆకలిని తీర్చారన్నారు. ఆయన 38 ఏళ్ళ జీవిత చరిత్రను పాఠ్య పుస్తకాలలో చేర్చి రాబోవు తరాలకు ఆయన చరిత్రను తెలియజేయాలన్నారు. పండుగ సాయన్న జయంతి, వర్ధంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించి, ఆయన విగ్రహాల ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు దొంతుల రమేష్ ముదిరాజ్ , ముదిరాజ్ జర్నలిస్ట్ సంఘం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు సుగ్రీవుడు ముదిరాజ్ , కార్యదర్శి బక్కని పాండురంగం ముదిరాజ్, ఎన్.ఎం.ఆర్ యువసేన కుత్బుల్లాపూర్ అధ్యక్షులు పుట్టి శివ ముదిరాజ్ , ముదిరాజ్ యువ నాయకులు విష్ణువర్ధన్ ముదిరాజ్ , కిష్టయ్య ముదిరాజ్, భూపేష్ ముదిరాజ్, గోపాల్ ముదిరాజ్, సంజయ్ ముదిరాజ్, కార్తీక్ ముదిరాజ్, దత్తు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# జలీల్ కాంట్రాక్ట్ రద్దు చేయాలి


ప్రహరీ గోడ నిర్మాణంలో అక్రమాలు నాసిరకంగా గోడ నిర్మాణం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి డిమాండ్ ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్






మంచిర్యాల జిల్లా నెన్నెల మండలంలోని పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణంలో నాణ్యత లేకుండా నాసిరకంగా పనులు చేస్తున్న కాంగ్రెస్ నాయకుడు, కాంట్రాక్టర్ జలీల్ కాంట్రాక్ట్ రద్దు చేసి కొత్తగా టెండర్లు ఆహ్వానించాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జడ్పిటిసి సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షుడు కొయ్యల ఏమాజి డిమాండ్ చేసినారు బిజెపి నాయకులు నెన్నెల మండల అధ్యక్షుడు శేఖర్ కలిసి కొత్తూరు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణం పనులను పరిశీలించి పాఠశాల విద్యార్థులకు సౌకర్యంగా ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రహరీ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వ నిధుల నుండి 27 లక్షల రూపాయలు మంజూరు చేసిందని దీని నిర్మాణ పనులను అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు జలీల్ కు నిబంధనలకు విరుద్ధంగా నామినేటెడ్ పద్ధతిలో అప్పగించారని అన్నారు. ఈ పనులను టెండర్లు పిలిచి ఇవ్వాల్సి ఉండగా కాంగ్రెస్ నాయకులకు లబ్ది చేకూర్చడానికి నిబంధనలను తుంగలో తొక్కారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పనుల్లో నాణ్యత లేకుండా నాసిరకంగా మట్టి కలిసి ఉన్న ఇసుక, నాసిరకం సిమెంట్, కంకర కలిపి పనులు చేస్తున్నారని తెలిపారు. బెల్లంపల్లి కాంగ్రెస్ ఎమ్మెల్యే గడ్డం వినోద్ తన అనుచరులకు దోచి పెట్టడానికి ఇలాంటి నాసిరకం పనులు చేస్తున్నారని తెలిపారు. సంబంధిత అధికారులకు ఫోన్ చేస్తే మీరు మనిషిని పెట్టి చూడాలని బాధ్యత లేకుండా సమాధానం ఇచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాసిరకం పనులు చేస్తున్న కాంట్రాక్టర్ జలీల్ కాంట్రాక్ట్ రద్దు చేయాలని, దీనిపై విచారణ జరపాలని ఏమాజి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి గోవర్ధన్, సీనియర్ నాయకులు అజ్మీరా శ్రీనివాస్, మాజీ మండల అధ్యక్షుడు శైలేందర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# రాఖీ పైఎలాంటిఅపోహలు వద్దు.. శివాజీ శర్మ



ప్రజాగొంతుక న్యూస్ గుర్రంపోడు రాఖీ పండగ పై సోషల్ మీడియాలో వస్తున్న అపోహలు నమ్మవద్దని వైదిక ఆగమ పురోహితులు అన్నపర్తి శివాజీ శర్మ తెలిపారు రాఖీ పండుగ అంటే అన్న చెల్లెలు అక్క తమ్ముళ్లు మధ్య ప్రేమ ఆప్యాయత అనుబంధం ఎల్లప్పుడూ కొనసాగాలని ఉద్దేశంతో చేసుకునే పండుగ మాత్రమే కాబట్టి దీనిపై ఎటువంటి అపోహలు కానీ ఫలానా సమయం నుండి ఫలానా సమయంలో కట్టుకోవాలని నిబంధనలు గాని ఏమీ లేవు కావున ప్రజలందరూ మీ మీ సమయానుకూలాన్ని బట్టి శనివారం రోజు ఉదయం నుండి ఎప్పుడైనా కట్టుకొనవచ్చును అని తెలిపారు

# బిజెపి మహా సంపార్క్ అభియాన్ కార్యక్రమంలో.. యాదీశ్

మహేశ్వరం బిజెపి మహా సంపర్క్ అభియాన్ లో భాగంగా, ఇంటింటికి బిజెపి కార్యక్రమం , మహేశ్వరం మండల్ బిజెపి పార్టీ అధ్యక్షులు ఆధ్వర్యంలో మహా సంపత్ అభియాన్ కార్యక్రమం ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి



జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల బిజెపి అధ్యక్షులు టి. యాదీశ్ ఆధ్వర్యంలో... బిజెపి మహా సంపర్క్ అభియాన్ లో భాగంగా, ఇంటింటికి బిజెపి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది, యాదీశ్ మాట్లాడుతూ....కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు, ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు బస్వా పాపయ్య గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్ రెడ్డి, మహేశ్వరం మండల ఎన్నిక ల కన్వీనర్ అనంతయ్య గౌడ్, జిల్లా కార్యదర్శి అయిల్లా యాదయ్య గౌడ్, బీజేవైఎం చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ కుండే వెంకటేష్, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సుదర్శన్ యాదవ్, గిరిజన మోర్చా రాష్ట్ర నాయకులు పంతు నాయక్, దేశ్యనయక్, కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి యాదయ్య, నందిశ్వర్, బీజేవైఎం మండల అధ్యక్షులు శ్రవణ్, మరియు రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, బీజేవైఎం నాయకులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# టీజేఏ మేళ్లచెరువు మండల అధ్యక్షునిగా కొమ్ము మహేష్ కు నియామక పత్రం అందజేసిన జిల్లా అధ్యక్షుడు షేక్ సైదా







ప్రజా గొంతుక న్యూస్ హుజూర్ నగర్ తెలంగాణ జర్నలిస్ట్స్ అసోసియేషన్ (టి.జే.ఏ) రాష్ట్ర కమిటీ ఆమోదం మేరకు తెలంగాణ జర్నలిస్ట్స్ అసోసియేషన్ (టి.జే.ఏ)సూర్యాపేట జిల్లా కమిటీ తీర్మాణం మేరకు శుక్రవారం టి.జే.ఏ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు షేక్ సైదా మేళ్ల చెరువు మండల అధ్యక్షుడిగా కొమ్ము మహేష్ ను నియమిస్తూ హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రం లోని సూర్యాపేట జిల్లా కమిటీ ప్రెస్ క్లబ్ నందు ఉత్తర్వుల ప్రతి నిఅందజేయడం జరిగింది. ఈ సందర్భంగా షేక్ సైదా మాట్లాడుతూ మేళ్ల చెరువు మండలంలో టీజేఏ జర్నలిస్ట్ కమిటీలను వేయాలని, యూనియన్ కి సహకరిస్తూ యూనియన్ సమావేశాలకు హాజరవుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని జర్నలిస్ట్ ల ఎదుగుదల కు పాటుపడాలన్నారు. అనంతరం టి.జే.ఏ మేళ్ల చెరువు మండల అధ్యక్షుడు కొమ్ము మహేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో టీజేఏ మేళ్లచెరువు మండల అధ్యక్షుడిగా నియమించిన సూర్యాపేట జిల్లా కమిటీ అధ్యక్షుడు షేక్ సైదా కు, టీజేఏ వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పల లక్ష్మణ్ కు టీజేఏ అధ్యక్షులు కదిరి వెంకటరమణ రావు కు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఉక్కల్ కర్ రాజేందర్ నాథ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో టీజేఏ సూర్యాపేట జిల్లా కమిటీ కోశాధికారి కొత్తపల్లి మధుసూదన్, సూర్యాపేట జిల్లా కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ కొల్లోజు నాగేంద్ర చారి, బయ్యారపు రవీంద్ర హుజూర్ నగర్ మండల అధ్యక్షులు కొండమీది నరసింహారావు పాల్గొన్నారు

# పల్లా కృషితో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ.

మద్దూరు::(ప్రజాగొంతుక.ప్రతినిది.బాలకృష్ణ) ఆగస్ట్ :08::జనగామ శాసనసభ్యులు



డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి సహకారంతో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శుక్రవారం నాడు బిఆర్ఎస్ పార్టీ నాయకులు లబ్ధిదారులైన భూమిగారి మమత రాజేందర్ తో కలిసి భూమి పూజ చేయడం జరిగింది. ఈ సందర్భంగా లబ్ధిదారులు భూమిగారి మమత మాట్లాడుతూ, ఇట్టి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేపించిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేయడమే తమ ఏకైక లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ముత్యాల బాల నరసయ్య, అంకుగారి శ్రీధర్ రెడ్డి, పూర్మ వెంకటరెడ్డి, శివగారి అంజయ్య, పచ్చిమట్ల సిద్ధిరాములు, మూడవ వార్డు అధ్యక్షులు భూమిగారి రాజేందర్, భూమిగారి శ్రీరామ్, గుడ్డిపోషగల్ల శ్రీనివాస్, మల్లిగారి వినయ్, సంజీవులు,బిక్షపతి,రవి,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# నాంపల్లి గాంధీజీ పాఠశాలలోని విద్యార్థులు ముందస్తుగా రాఖీ ఆకారంలో విద్యార్థులు:



ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ (నాంపల్లి): రక్షాబంధన్ పండుగను అన్నచెల్లెళ్ల మధ్య బంధానికి ప్రతీకంగా ట్రస్మ జిల్లా అధ్యక్షులు కోడి శ్రీనివాస్ అభివర్ణించారు. శుక్రవారం నాంపల్లిలోని గాంధీజీ పాఠశాల విద్యార్థులు వినోత్తముగా రాఖీ ఆకారంలో కూర్చొని రాఖీ వేడుకలు నిర్వహించారు. రాఖీ బంధం అనేది రక్తసంబంధికి ఆప్యాయతకు అనుబంధాలకు ప్రతీక అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సరికొండ వెంకన్న, కర్నాటి నాగరాజు, ప్రిన్సిపల్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రావణమాసంలో సామూహిక వరలక్ష్మి వ్రతం, ప్రత్యేక పూజలు చేసిన మహిళలు.

మద్దూరు::(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) ఆగస్ట్:08:: సిద్దిపేట జిల్లా, మద్దూరు



మండలంలోని, రామాలయంలో సామూహిక వరలక్ష్మి వ్రత కార్యక్రమాన్ని రామాలయ ప్రధాన అర్చకులైన పానుగంటి తిరుపతయ్య నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో భాగంగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని సామూహిక వరలక్ష్మి పూజతో పాటు కుంకుమ అర్చన, మంగళ హారతులతో దైవానుగ్రహానికి శివపార్వతి వరలక్ష్మి అనుగ్రహానికి పాత్రులై, తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో బుస్స మంజుల, పలనాటి రజిని, జైన సావిత్రి, బూరుగు పద్మ, పల్లవి, కాటం బాలమణి, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం 09
ఆగస్ట్ 2025

# లక్ష్మయ్య లింగయ్య కృష్ణయ్య లను పరామర్శించిన చలమల్ల కృష్ణారెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల్ల కృష్ణారెడ్డి నారాయణపురం మండలం సర్వేల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ రిటైర్డ్ ప్రిన్సిపాల్ చిలకరాజు లక్ష్మయ్య ఇటీవలే హాస్పిటల్ లో చేరిన విషయాని తెలుసుకొని వారిని పరామర్శించడానికి సర్వేల్ గ్రామం వారి ఇంటికి వచ్చి ఆరోగ్య పరిస్థితులు తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించడం జరిగింది. తదనంతరం




అదే గ్రామానికి చెందిన మర్యల లింగయ్య సతీమణి కలమ్మ గత కొన్ని రోజుల క్రితం స్వర్గస్తులు కావడంతో వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మల్లారెడ్డి గూడెం గ్రామానికి చెందిన కొంపల్లి కృష్ణయ్య తాడిచేట్టు పై నుండి కింద పడి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా చలమల్ల కృష్ణారెడ్డి మాట్లాడుతూ నమ్ముకున్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకు నా ప్రాంత బిడ్డలకు ఏ చిన్న ఆపద వచ్చిన మీ చలమల్ల కృష్ణ రెడ్డి ఉన్నాడు అన్న విషయాన్ని మర్చిపోకూడదు అని తెలియజేయడం జరిగింది. నిను ఈ ప్రాంత బిడ్డగా నా ఉపిరీ ఉన్నత వరకు మునుగోడు నియోజకవర్గ ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటా. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ గాదరి శంకరయ్య చలమల్ల యువసేన అధ్యక్షులు శ్రీరామోజు హరి కుమార్ సీనియర్ నాయకులు బోయ నర్సింహ ఏళ్ళంకి నర్సింహ ఎల్లంకి నరేష్ మాజీ ఉప సర్పంచ్ బుసా శ్రీనివాస్ గుప్తా పగిళ్ల కృష్ణ, కట్టెల మల్లేష్ కట్టెల సత్తయ్య కట్కురి వెంకటేష్ సీలివెరు బిక్షపతి,%ాఖ% బాబా యల్లంకి జంగయ్య తదితులున్నారు



# ఇందిరమ్మ ఇండ్లు నిరుపేదలకు వరం..

ఇందిరమ్మ ఇండ్లుకు ముగ్గు వేసి భూమి పూజ చేసిన కాంగ్రెస్ నాయకులు. పేదోడి సొంతింటి కల సాకారం కావాలి అంటే అది కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం హయాంలోనే నిరుపేదలకు న్యాయం జరుగుతుంది. మాజీ ఉపసర్పంచ్ చంద్ర భూపాల్ రావు. కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం ముజాహిద్ పూర్ గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే టీ.డాక్టర్ రామ్మోహన్ రెడ్డి ఆదేశాలతో ఇందిరమ్మ ఇండ్ల నూతన ఇంటి నిర్మాణం కొరకు ఇందిరమ్మ ఇండ్లుకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు,మాజీ ఉపసర్పంచ్ చంద్ర భూపాల్ రావు,పంచాయతీ కార్యదర్శి సంతోష్ మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి ముగ్గు వేసి ప్రారంభించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదోడి సొంత ఇంటికల నెరవేరాలి అంటే అది కేవలం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంతోనే సాధ్యం అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలనుండి రాష్ట్రాన్ని పరిపాలించిన నిరుపేద కుటుంబాలకు ఉండడానికి ఇండ్లు ఇవ్వలేదని హెద్దెవా చేశారు. బడుగు బలహీన వర్గాల కుటుంబాలకు గురించి అలోచించి, అభివృద్ధి పరిచే ప్రభుత్వం అంటేనే అది కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు గుండా బాలకృష్ణయ్య,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షర్ఫుద్దీన్కాకి వెంకటయ్య,ఎండి మోహిన్, కాకి ఆనందం,దాసరి అంజి,కాకి బుగ్గయ్య,చిలుముల భీమయ్య, ఎండి గౌస్,తదితరులు పాల్గొన్నారు.




# ట్రినిటీ హైస్కూల్ లో రక్షాబంధన్ వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్ చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ట్రినిటీ హైస్కూల్లో రక్షాబంధన్ రాఖీ పౌర్ణమి పండుగ పురస్కరించుకొని విద్యార్థిని విద్యార్థులు రక్షాబంధన్ పండుగను ఘనంగా చేశారు స్కూల్ స్కూల్లో ఉన్న బాలికలు అందరూ బాలురకు రాఖీ కట్టి సోదర భావం తెలియజేశారు ట్రినిటీ స్కూల్ డైరెక్టర్ కం ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్జిని మంజుల మాట్లాడుతూ రాఖీ పౌర్ణమి అంటే తమ సోదరులకు రాఖీ కట్టి తన ప్రేమాభిమానాలు పంచుతారు అలాగే అన్నా అంటే అమ్మలో మొదటి అక్షరం నాన్నలో చివరి అక్షరము కలిపితే అన్న అవుతుంది అన్న తమకు అమ్మ నాన్న వలె రక్షణగా ఉంటాడని అలాగే తమ అక్కచెల్లలను ఆత్మీయంగా చూసుకుంటారని అన్నారు అలాగే ఈ రాఖీ పండుగ రోజున అక్క చెల్లెలు ఎక్కడ ఉన్నా తన సోదరుని ఇంటికి వచ్చి రాఖీ కడతారు అని అన్నారు రాఖీ పౌర్ణమి అంటేనే అన్నాచెల్లెళ్ల ఆత్మీయ బంధం అన్నారు ఈ కార్యక్రమంలో ట్రినిటీ స్కూల్ చైర్మన్ కే వి బి కృష్ణారావు మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# అక్క కోసం 10 అడుగుల రాఖీ చిత్రించి అంకితం

ఇచ్చిన తమ్ముడు రామకోటి రామరాజు రాఖీ కట్టిన చేతితోనే ఎన్నో అద్భుతాలు సృష్టించానన్నారుఅన్న చెల్లెలు, అక్క తమ్ముడు జరుపుకునే మహోత్తరమైన పండుగ రాఖీ పండుగ. తొడబుట్టిన తోడు ఎన్ని ఆమెడలు పోయినా దొరకదు. అలాంటి రాఖీ పౌర్ణమి సందర్భంగా తన అక్క జ్ఞాపకాలతో రాఖీ కట్టిన తన అక్కకోసం భారీ రాఖీ చిత్రాన్ని అవాలను ఉపయోగించి 2రోజులు శ్రమించి 10 అడుగుల భారీ అద్భుత రాఖీ చిత్రాన్ని చిత్రించి రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి తన అక్క సంధ్యరానికి అంకితం ఇచ్చారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మా అక్క జ్ఞాపకాలు నాలో పదిలంగా దాచుకొని నాలో ఉన్న కళకు పదును పెట్టి మా అక్క రాఖీ కట్టిన చేతితో ఈ అద్భుత రాఖీ చిత్రాన్ని రూపొందించి మా అక్కకు అంకితం ఇచ్చానని తెలిపారు. తను లేకపోనా తన జ్ఞాపకాలు మనసులో పదిలంగా దాచుకున్నన్నారు. రాఖీ కట్టిన చేతితోనే ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో అద్భుతాలు సృష్టించనన్నారు. కళా రంగంలోను, ఆధ్యాత్మిక రంగంలోను, సామాజిక రంగంలో రానించనన్నారు. అమ్మ తర్వాత మరో అమ్మ అక్క ప్రతి రూపమే. గత సారీ 15 వేల నానాలతో ఒకసారి, కుందేన్స్ తో ఒకసారి, చిన్న పది పైసలతో ఒకసారి చిత్రించానన్నారు.



# ఎనుముల తిరుపతిరెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కర్క పెంటయ్య

హైదరాబాద్ ఆగస్టు 08 ( ప్రజా గొంతుక ) తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సోదరుడు కొడంగల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎనుముల తిరుపతిరెడ్డి కి శాలువాతో సత్కరించి పూల భోకే తో హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కూకట్పల్లి పట్టణ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కర్క పెంటయ్య, టీపీసీసీ లేబర్ సెల్ గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి కర్క నాగరాజు.




# కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేసిన. జిల్లా కలెక్టర్. ఆశీష్ సంఘ్వాన్.

ప్రజా గొంతుక. కామారెడ్డి. ప్రతినిధి. కరుణాకర్. కొత్త రేషన్ కార్డు మంజూరు పత్రాలు మరియు కుటుంబ సభ్యుల చేర్పు పత్రాలను లబ్ధిదారులకు అందజేసిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్. శుక్రవారం జిల్లా కలెక్టర్ రామారెడ్డి మండల కేంద్రంలోని రైతువేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండలంలోని 92 మంది లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డు మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా రామారెడ్డి మండలంలో 704 నూతన రేషన్ కార్డులు మరియు 1457 పాత రేషన్ కార్డులో సభ్యుల చేర్పులు మంజూరయ్యాయని తెలిపారు. అనంతరం పల్వంచ మండల కేంద్రంలోని రైతు వేదికలో పాల్వంచ మండలంలోని 91 మంది లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డు మంజూరు పత్రాలను మరియు పాత రేషన్ కార్డులలో 54 మంది నూతన సభ్యుల చేర్పు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పల్వంచ మండలంలో 202 నూతన రేషన్ కార్డులు మరియు పాత రేషన్ కార్డులలో 229 మందిని నూతన సభ్యులుగా చేర్చడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం మంజూరు చేసిన రేషన్ కార్డుల ద్వారా ఉచితంగా సన్న బియ్యం పొందడం మాత్రమే కాకుండా నిరుపేద ప్రజలకు ప్రభుత్వం కల్పించే వివిధ పథకాలను మరియు సౌకర్యాలను పొందవచ్చని, లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ విక్టర్, రామారెడ్డి తాసిల్దార్ ఉమలత, ఏఎస్ఓ స్వామి, పల్వంచ తాసిల్దార్ హిమబిందు తదితరులు పాల్గొన్నారు.







# ప్రభుదేవ్‌కు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఘన సన్మానం

ప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి ప్రసాద్:రాష్ట్ర స్థాయి 1000 మీటర్ల మిడ్ రిలే పరుగు పందెంలో అద్భుత విజయం సాధించిన గంగారపు ప్రభుదేవ్‌ను ప్రముఖ దళిత ఉద్యమ నాయకుడు, పద్మశ్రీ పురస్కార గ్రహీత మంద కృష్ణ మాదిగ ఘనంగా సన్మానించారు. ధర్మసాగర్ మండల కేంద్రానికి చెందిన ఎమ్మార్పీఎస్ ఉద్యమకారుడు గంగారపు శ్రీనివాస్, ప్రశాంత దంపతుల కుమారుడైన ప్రభుదేవ్, సెయింట్ గాబ్రియేల్ స్కూల్ (ఫాతిమానగర్)లో 10వ తరగతిలో చదువుతున్నాడు. గత 4 ఆగస్టు 2025న హన్మకొండ జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహించిన సౌత్ జోన్ తెలంగాణ స్టేట్ మీట్‌లో అండర్-16 విభాగంలో 1000 మీటర్ల రిలే పందెంలో ప్రభుదేవ్ తన సహ టీమ్మేట్స్ రక్షణు, సందీప్, రోహిత్‌లతో కలిసి మొదటి స్థానం సాధించాడు. ఈ గర్వకారణమైన విజయం తెలుసుకున్న మంద కృష్ణ మాదిగ, ఆగస్టు 7వ తేదీన చింతగట్టులో నిర్వహించిన సభలో ప్రభుదేవ్‌ను శాలువాతో సన్మానించి, జాతీయ స్థాయిలో కూడ అద్భుత ప్రతిభ కనబరచాలని ఆకాంక్షిస్తూ ఆశీర్వచనాలు అందించారు.






# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కొరకు ప్రభుత్వం అన్నిరకాలుగా సహాయం. కామారెడ్డి కలెక్టర్

ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం అన్ని రకాలుగా సహకరిస్తున్నందున ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరగా నిర్మించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ లబ్ధిదారులకు సూచించారు. శుక్రవారం రోజున రామారెడ్డి మండలంలోని రంగంపేట్ గ్రామములో జిల్లా కలెక్టర్ పర్యటించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రగతిని పరిశీలించారు. నిరుపేదలు సైతం సంతోషంగా సొంత ఇంటిలో సౌకర్యవంతంగా నివసించేందుకు ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేసిందని, ఇంటి నిర్మాణానికి అవసరమైన అన్ని రకాల మెటీరియల్స్ లభ్యమయ్యేలా జిల్లా అధికార యంత్రాంగం చూసుకుంటుందని త్వరగా ఇంటి నిర్మాణం చేసుకోవాలని లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ సూచించారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను లబ్దిదారులు త్వరగా నిర్మించుకునే విధంగా ఇసుక, మొరం మరియు ఇటుకలు ఏలాంటి కొరత లేకుంట లబ్దిదారులకు అంధుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హౌజింగ్ పిడి. విజయపాల్ రెడ్డి, ఎంపీడీఓ. మండల స్పెషల్ ఆఫీసర్, హౌసింగ్ ఎ. ఈ ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.



# ఐరీష్ స్కూల్ లో అంబరాన్నంటిన బోనాల వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్,(ఆగష్టు08) సూర్యాపేట ప్రతినిధి: జిల్లా కేంద్రంలోని విద్యానగర్ గల ఐరీష్ ఒలంపియాడ్ స్కూల్లో బోనాల పండుగ సంబరాలను విద్యార్థులు, ఉపాధ్యాయులు, తెలంగాణ సంస్కృతి సాంప్రదాయలు ప్రతిబింబించే విధంగా శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాలురు పోతురాజుల వేషాలతో సందడి చేయగా, బాలికలు బోనాలు ఎత్తుకుని ఊరేగించారు. శ్రావణ మాసంలో జరుపుకునే ముఖ్యమైన పండుగ బోనాల పండుగ అని అన్నారు. విద్యార్థులకు అనాదిగా వస్తున్న మన సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఇళ్లలో తయారు చేసిన నైవేద్యాన్ని తలపై పెట్టుకుని ఊరేగింపు నిర్వహించారు. విద్యార్థుల సంప్రదాయ వస్త్రధారణ,డప్పు చప్పుళ్లు, పోతరాజు వేషధారణ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఐరీష్ ఒలంపియాడ్ స్కూల్ కరస్పాండెంట్ మన్నె మురళీధర్, ప్రిన్సిపాల్ నంద్యాల సృజనా రెడ్డి, జి, భవానీ, పలుసు జ్యోతి, జె, రాధిక, ఎండీ అస్మా, మౌనిక, ఉదయశ్రీ, వర్షిని, అటెండర్ సట్టు శ్రీను,విద్యార్థులు, విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్

సమస్యలను పరిష్కరించాలి సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ప్రజా గొంతుక ప్రతినిధి /శాయంపేట ఆగస్టు :హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో అంగన్వాడీ కేంద్రాలలో ప్రీ ప్రైమరీ పీఎం శ్రీ విద్యను నిర్వహించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ అంగన్వాడి టీచర్స్ యూనియన్, సిఐటియు ఆధ్వర్యంలో ఆగస్టు 18న కలెక్టర్ల ముందు జరిగే ధర్నాలను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్, అంగన్వాడి యూనియన్ జిల్లా అధ్యక్షులు వీరగోని నిర్మల పిలుపునిచ్చారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యా బోధన బాధ్యతను ప్రీ ప్రైమరీ, పిఎం శ్రీ విద్యను విఅంగన్వాడీ టీచర్స్ ఇవ్వాలని ఆరు సంవత్సరాలు లోపు పిల్లలను ప్రైవేటు పాఠశాలలు పంపడానికి అనుమతి ఇవ్వరాదని విద్యా వాలంటీర్లకు నిర్ణయించిన వేతనాన్ని అంగన్వాడీ టీచర్స్ కూడా చెల్లించాలని వారు డిమాండ్ చేశారు అలాగే అంగన్వాడీ హెల్పర్స్ కు వేతనాన్ని పెంచాలని తెలిపారు జిల్లాలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు బిఆర్టియు నుండి 100 మంది శాయంపేట, పత్తిపాక సెక్టార్ కు సంబంధించిన అంగన్వాడి టీచర్స్, హెల్పర్స్ సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్, అంగన్వాడి యూనియన్ జిల్లా అధ్యక్షులు వీరగోని నిర్మల ఆధ్వర్యంలో సీఐటీయూలో చేరారు. సిఐటియు ఐక్యత పోరాటం నినాదంతో కార్మికుల సమస్యల మీద నిరంతరం పోరాటాలు, ఉద్యమాలు చేస్తుందని సిఐటియు ద్వారానే సమస్యల పరిష్కారం అవుతాయని ఈ సందర్భంగా చేరిన వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ యూనియన్ నాయకులు కలకోట్ల జోష్ణ, సామల కవిత, వంగల రజిత, కొత్త స్వప్న లతో పాటు అంగన్వాడీలు పాల్గొన్నారు.

# ఘనంగా పండుగ సాయన్న జయంతి వేడుకలు

గండీడ్ ఆగస్టు 8 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం పండుగ సాయన్న జయంతి సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని పండుగ సాయన్న సమాధిని పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ అత్యంత సాహసవంతునిగా ఎదిగిన సాయన్న చిన్ననాటి నుంచి అన్యాయాలను ఎదిరించి పేదల పక్షాన నిలబడ్డాడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో. మాజీ ఎంపీపీ కొమురె లక్ష్మయ్య, మహబూబ్ నగర్ జిల్లా బిసి విద్యార్థి సంఘం అధ్యక్షులు దోమ వెంకటేష్ పాల్గొన్నారు






వెంకటాపురం ఆగస్టు 8 ప్రజా గొంతుక న్యూస్ రిపోర్టర్ సతీష్ : ములుగు జిల్లా వెంకటాపురం, మండలం బెస్తగూడెం గ్రామ పంచాయతీ నందు వంకాయల రమాదేవి %ష/శీ% శ్రీను గారి, ఇందిరమ్మ ఇళ్ళను శంకుస్థాపన చేయుటకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు.మరియు ప్రజాప్రతినిధులు అయినా మండల అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్, మరియు చెన్నం గోపి, కొటారి సత్యం, ధర్రా రవి, మరియు కాంగ్రెస్ పార్టీ లీడర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడైన సయ్యద్ హుస్సేన్ గారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో భద్రాచలం నియోజకవర్గం లో తొలి విడతగా 3500 ఇల్లు మంజూరు చేసామని ఇల్లు లేని నిరుపేదలని గుర్తించి వారి సొంత ఇంటి కలని కాంగ్రెస్ ప్రభుత్వం వారి కళ నెరవేరుస్తుందని గర్వంగా చెప్పారు

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలి. జిల్లా కలెక్టర్.

ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్ జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపద్యంలో జిల్లాలోని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ భారీ వర్షంలో పాల్వంచ మండలంలోని భవానిపేట్ నుండి పోతారం వెళ్లే దారిలో గల భావానీపేట్ వాగును ఉధృతిని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ విక్టర్ తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నీటి ఉధృతి అధికంగా ఉన్నందున నీటి ప్రవాహము వంతెన కంటే ఒక ఫీట్ వరకు రాకముందే ఈ దారిలో వాహనములు మరియు మనుషులు, జంతువుల రాకపోకలు ఆపివేయాలని ఆర్ అండ్ బి ఈఈ మోహన్ మరియు డిఈలను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల వలన ఎలాంటి ప్రమాదాలకు గురికాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. జిల్లా స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు అధికారులు అప్రమత్తంగా ఉండి లోతట్టు ప్రాంతాల ను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ప్రజలను అప్రమత్తం చేసి తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా కార్యాలయం నుండి ఎప్పటికప్పుడు వర్ష సూచికలు తీసుకొని గ్రామాల వాట్సఅప్ గ్రూపులు మరియు దండోరా ద్వారా ప్రజలకు సమాచారం చేరవేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా జాగ్రత్తగా తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.



# రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి సహకారం తో పీపుల్ ఫర్ ఇండియా స్వచ్ఛంద సంస్థ కు ఎంబ్రాయిడరీ మిషన్ అందజేత.

ప్రజా గొంతుక. కామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్ రోటరీ క్లబ్ అఫ్ కామారెడ్డి సాహకారం తో పీపుల్ ఫర్ ఇండియా స్వచ్ఛంద సంస్థకు ఈరోజు గర్గుల్ గ్రామంలో 3,80,000 విలువ గల ఎంబ్రాయిడరీ మిషన్, సబ్సిడీతో 50000 విలువ కలిగిన రైతులకు తాటిపత్రులని అందించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి లోకల్ బాడీస్ అడిషనల్ కలెక్టర్ చందర్ నాయక్ మాట్లాడుతూ మహిళలకు ఉపయోగపడే ఎంబ్రాయిడరీ మిషన్ ను అందించిన రోటరీ క్లబ్ మరియు పీపుల్ ఫర్ ఇండియా వారిని అభినందించారు. గవర్నమెంట్ ఎల్లవేళలా మహిళలకు సహకారాన్ని అందిస్తున్నదని తెలియజేశారు.విశిష్ట అతిథి డిడబ్లుఓ ప్రమీల మాట్లాడుతూ మహిళా సాధికారిత కోసం ప్రభుత్వం ఎల్లవేళల కృషి చేస్తుందని తెలియజేశారు. రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి మాట్లాడుతూ మహిళల కుట్టు మిషన్స్,విద్యార్థులకు ట్యాబ్స్, ఉచిత వైద్య పరీక్షలు వీటితో పాటు రైతులకు ఉపయోగపడేటటువంటి కార్యక్రమాలను చేయడానికి రోటరీ క్లబ్ ముందుంటుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి అధ్యక్షులు శంకర్ సెక్రెటరీ సబ్బని కృష్ణ హరి, ప్రోగ్రామ్ చైర్మన్ రాజనర్సింహారెడ్డి ,ట్రెజరర్ రమణ కుమార్ పిఫఐ మెంబర్ అరవింద్ ఎంఈఓ యోసేఫ్, రోటరీ మెంబర్స్ శ్రీశైలం, సుధాకర్, నవీన్ కుమార్ రైతులు భూమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.










# శ్రావణ శుక్రవారం సందర్భంగా వరలక్ష్మీ వ్రతాన్ని ఘనంగా నిర్వహించిన హైందవ మహిళలు



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- శ్రావణ మాస శుక్రవారం సందర్భంగా శ్రీ వరలక్ష్మీ వ్రతాన్ని హైందవ మహిళలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. దేవాలయాల్లో సామూహికంగా వ్రతాన్ని చేయడమే కాకుండా, ప్రతి ఇంటినే ఒక చిన్న దేవాలయంగా మార్చారు. ఇంటిని అందంగా అలంకరించి, అమ్మవారికి పట్టుచీర కట్టారు. పుష్పాలతో కళాత్మకంగా మండపాన్ని సిద్ధం చేసి, అమ్మవారి విగ్రహాన్ని శోభాయమానంగా అలంకరించారు. వ్రతానంతరం వివిధ రకాల నైవేద్యాలు సిద్ధం చేసి అమ్మవారికి నివేదించారు. భక్తి, శ్రద్ధలతో మహిళలు వరలక్ష్మీ తల్లిని పూజించి, కుటుంబ సంక్షేమం కోరారు. వేలాదిమంది మహిళలు దేవాలయాలను సందర్శించి స్వామి దర్శనం పొందారు. ఇంటికి ముత్తాయిదువులను ఆహ్వానించి వాయినం ఇచ్చి సంప్రదాయాన్ని పాటించారు.



వెంకటాపురం,ఆగస్టు 8 ప్రజా గొంతుక న్యూస్ రిపోర్టర్, సతీష్: ములుగు జిల్లా వెంకటాపురం, మండలం నందు గత కొన్ని నెలలుగా ఇసుక లారీలు వందలాదిగా తిరగడంతో రోడ్లు ధ్వంసం అయ్యి గుంతలు పడ్డాయి. కాగా కాలుష్యం దుమ్ము ధూళితో ప్రజలు నానా ఇబ్బంది పడుతున్నారు. ఈ సమస్య గురించి మండల తాసిల్దార్ గార్కి పలుమార్లు విన్నవించుకున్న ఎలాంటి ఫలితం లేదు.కాగా ఈరోజు సిపిఎం పార్టీ కార్యదర్శి గ్యానం వాసు మరియు పార్టీ సభ్యులు తాసిల్దార్ కార్యాలయ%శీ%నందు సిపిఎం మండల కమిటీ మండల కార్యదర్శి గ్యానం వాసు మరియు చిట్టెం ఆదినారాయణ, గుండమల్ల ప్రసాద్, ఇరుప శ్రీను, కోకిల మాణిక్యం, తోట నాగేశ్వరరావు,సిపిఎం మండల పార్టీ నాయకులు పాల్గొన్నారు. తాసిల్దార్ గారికి వినతి పత్రం అందజేశారు.



# ధర్మసాగర్ మండలంలో ఊరూరికి బీఆర్ఎస్ సంక్షేమాలు ఇంటింటికీ కేసీఆర్ పథకాలు

ప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి ప్రసాద్: ధర్మసాగర్ మండలంలోని కేశవనగర్ క్యాతంపల్లి జానకీపురం తాటికాయల రాయిగూడెం కాషగూడెం గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ నిర్వహించిన ప్రచార కార్యక్రమాల్లో మాజీ ఉప ముఖ్యమంత్రి డా. తాటికొండ రాజయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ కేసీఆర్ హయాంలోనే రహదారులు తాగునీరు రైతు బంధు భీమా వంటి పథకాలు అందుబాటులోకి వచ్చాయని,కాంగ్రెస్ పాలనలో రైతులకు అన్యాయం జరుగుతోందని రైతు బంధు ఆలస్యం భీమా రద్దు కేసీఆర్ కిట్ తొలగింపు వంటి విషయాలను ప్రస్తావించారు సుప్రీం తీర్పు కడియం శ్రీహరికి గుణపాఠమని వ్యాఖ్యానించారు.రేవంత్ ఢిల్లీకి కప్పం కోసమే వెళ్తున్నాడని ఆరోపించారు.తెలంగాణ రైతు మళ్లీ గర్వంగా ఉండాలంటే బీఆర్ఎస్ గెలవాలి" అంటూ ప్రజలకు రాబోయే స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు స్థానిక బీఆర్ఎస్ నేతలు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పెద్ద ఎత్తున హాజరై రాజయ్య కి ఘనంగా స్వాగతం పలికారు..

# దాడి సంఘటనపై డిఎస్పీ నీ కలిసిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం ఆగస్టు 8 ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి గాజుల ప్రభాకర్ గొల్లపల్లి మండల కేంద్రానికి చెందిన దండ్ల శ్రీనివాస్ పై దాడి సంఘటనపై శుక్రవారం జగిత్యాల జిల్లా డిఎస్పీ గారిని కలిసిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ గారు, మాజీ జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ గారుఈ సందర్భంగా వారు డిఎస్పీ గారిని కలిసి దాడి సంఘటనపై తక్షణమే విచారణ జరిపించాలని, దాడి వెనుక ఉన్న నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సంఘటన వెనుక ఉన్న నిందితులకు ఇదివరకే నేరచరిత్ర ఉందని, వీరిని ఓ స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కాపాడుతున్నారని బాదిత కుటుంబ సభ్యులు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ గారికి వివరించారు..ఈ సంఘటన డిఎస్పీ మాట్లాడుతూ నిందుతులపై నాన్ బెయిలబుల్ కేసులు పెట్టామని, నిందితులు పరారీలో ఉన్నారని, వారిని ట్రేస్ చేసి పెట్టుకుంటామని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ గారికి తెలిపారు..ఈ సంఘటన బాధితుడిని శ్రీనివాస్ భార్య మాట్లాడుతూ దాడికి యత్నించిన వారితో ప్రాణహాణి ఉందని ఎస్పీ తో వాపోయింది..అనంతరం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న శ్రీనివాస్ ని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ గారు పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని కోరారు..ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ హరిచరణ్ రావు, మాజీ జెడ్పీటీసీ, పార్టీ అధ్యక్షుడు గొస్కుల జలెంధర్, మాజీ వైస్ ఎంపిపి ఆవుల సత్యం, పిఎసిఎస్ చైర్మన్ వెంకట మాధవ రావు, మాజీ సర్పంచ్ రవిందర్, మాజీ ఉప సర్పంచ్ మారం శేఖర్, అశోక్ రావు, మండల యూత్ అధ్యక్షులు చెవుల రవింధర్, బాలబత్తుల కిషన్, బిఆర్ ఎస్వీ మండల అధ్యక్షులు ఆవారి చందు, మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం 09 ఆగస్ట్ 2025

## గురుపూజోత్సవం: ప్రైవేట్ గురువులకు సముచిత సత్కారం పిటిఎల్ఎ-

# గురుదక్షిణ అధ్యక్షులు విజయ్ కుమార్ నారమళ్ళ




ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల శుక్రవారం ప్రతి ఏటా ఎంతో ఘనంగా జరుపుకునే గురుపూజోత్సవం సందర్భంగా, ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ అసోసియేషన్ (గురుదక్షిణ) ఒక గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ప్రభుత్వం మరియు ఇతర సంఘాలు కేవలం ప్రభుత్వ ఉపాధ్యాయులనే సత్కరిస్తున్న నేపథ్యంలో, 2020 నుంచి ప్రైవేటు విద్యాసంస్థల్లో సేవలందిస్తున్న గురువులను గుర్తించి, వారిని సన్మానిస్తూ వస్తున్న గురుదక్షిణ సంస్థ ఈ సంవత్సరం కూడా అదే సంప్రదాయాన్ని కొనసాగించనుంది. ఉపాధ్యాయ వృత్తిని కేవలం ఉద్యోగంగా కాకుండా ఒక బాధ్యతగా భావించి, విద్యార్థుల భవిష్యత్తు కోసం అహర్నిశలు శ్రమించేవారు గురువులు. ముఖ్యంగా, ప్రైవేటు విద్యాసంస్థల్లో పనిచేసే గురువులు ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటారు. తక్కువ వేతనాలు, సమాజంలో గుర్తింపు లేకపోవడం, ఆర్థిక ఇబ్బందులు వంటి సమస్యల మధ్య కూడా వారు తమ వృత్తి పట్ల నిబద్ధతతో ఉంటారు. ఇలాంటి గురువుల నిస్వార్థ సేవలను గుర్తించి, వారిని గౌరవించడం ఎంతో అవసరం. గురువుల గొప్పతనం గురించి ఎంత చెప్పినా తక్కువే. మన దేశ సంస్కృతిలో గురువుకు అత్యున్నత స్థానం ఉంది. "గురుర్ బ్రహ్మ గురుర్ విష్ణుః గురుర్ దేవో మహేశ్వరః గురుస్సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురవే నమః" అని మన పురాణాలు పేర్కొన్నాయి. గురువు లేనిదే మన జీవితం అసంపూర్ణం. అజ్ఞానం అనే చీకటి నుంచి జ్ఞానం అనే వెలుగులోకి మనల్ని నడిపించేవారు గురువులు. తల్లిదండ్రులు మనకు జన్మనిస్తే, గురువులు మనకు జీవితాన్ని ఇస్తారు. అందుకే, మంచిర్యాలలోని ప్రైవేట్ గురువుల సేవలను గుర్తించి సత్కరించాలన్న గురుదక్షిణ కమిటీ నిర్ణయం ఎంతో అభినందనీయం. ఈ కార్యక్రమంలో పాల్గొనదలచిన గురువులు తమ వివరాలను గురుదక్షిణ వర్కింగ్ ప్రెసిడెంట్ మద్ది పద్మకు వాట్సాప్ ద్వారా పంపగలరు. మీ అనుభవాన్ని పరిగణనలోకి తీసుకుని, సీనియర్ గురువులను ఈ సత్కారానికి ఎంపిక చేయనున్నట్లు గురుదక్షిణ వ్యవస్థాపక అధ్యక్షులు విజయ్ కుమార్ నారమళ్ళ, వర్కింగ్ ప్రెసిడెంట్ మద్ది పద్మ తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసి, మన గురువులను గౌరవించుకుందాం.

## సన్‌షైన్ స్కూల్ లో రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహణ







ప్రజా గొంతుక ప్రతినిధి// కాల్వ శ్రీరాంపూర్ (మేడిద రవీందర్ రెడ్డి ) కాల్వశ్రీరాంపూర్ మండలం పెగడపల్లిలో గల సన్‌షైన్ లెర్నింగ్ స్కూల్ లో రాఖీ పౌర్ణమి వేడుకలు ఎంతో ఉత్సాహభరితంగా, హర్షోల్లాసంగా నిర్వహించబడ్డాయి. భారతీయ సంస్కృతిలో ప్రత్యేక స్థానం కలిగిన అన్నా - చెల్లెలు మధ్య బంధాన్ని ప్రతిబింబించే ఈ పర్వదినాన్ని, పాఠశాల యాజమాన్యం అందమైన భావోద్వేగంతో విద్యార్థులకు సజీవంగా అనుభవింపజేసింది. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా హాజరైన పాఠశాల కరస్పాండెంట్ సయ్యద్ నసీర్ రాఖీ పండుగకు ఉన్న ప్రాముఖ్యతను వివరించారు. "రాఖీ కేవలం ఒక నూలు కాదు... అది ప్రేమ, భద్రత, గౌరవం, బాధ్యతలకు సంకేతం. ప్రతి సోదరుడు తన చెల్లెలిని రక్షించే బాధ్యతను గుర్తుంచుకోవాలి. అలాగే ప్రతి చెల్లెలు తన అన్నకు ప్రేమను, విశ్వాసాన్ని కలిగించే బంధాన్ని నిలుపుకోవాలి," అని పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ, ఇటువంటి పర్వదినాలు పిల్లల్లో భావోద్వేగాలను, సంస్కారాలను పెంపొందిస్తాయని తెలియజేశారు. పాఠశాల విద్యార్థులు అందరూ సంప్రదాయ వస్త్రధారణలో హాజరై, ఒక్కరికి ఒక్కరు రాఖీలు కట్టి పరస్పరంగా తమ అనుబంధాన్ని వ్యక్తపరిచారు. రాఖీ తయారీ పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు, పాటలు, చిన్నచిన్న నాటికలు జరగడం ద్వారా విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించారు. ఉపాధ్యాయులు పిల్లలకు రాఖీ తయారీ, రాఖీ యొక్క చరిత్ర, పండుగ వెనక ఉన్న పరంపరలు, నైతిక విలువల గురించి వివరంగా తెలియజేశారు. ప్రతి విద్యార్థి రాఖీ వేడుకలలో భాగస్వామిగా ఉండటమే కాకుండా, తమ అన్నా-చెల్లెమ్మల మధ్య ప్రేమాభిమానాలను వ్యక్తపరిచే అవకాశాన్ని ఈ ఉత్సవం కల్పించింది. కార్యక్రమం ముగింపులో గ్రూప్ ఫోటోలు తీయడం, మరియు ఉత్సాహంతో రోజును జరుపుకోవడం జరిగింది. ఈ రాఖీ పర్వదినం విద్యార్థుల హృదయాలలో శాశ్వత జ్ఞాపకంగా నిలిచిపోయేలా చేసారు. సన్‌షైన్ లెర్నింగ్ స్కూల్ పాఠశాల విద్యార్థులలో నైతిక విలువలు, భారతీయ సంప్రదాయాలపై అవగాహన కల్పిస్తూ, భవిష్యత్తు పౌరులను చక్కగా తీర్చిదిద్దడంలో ముందుంటోంది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం నిహారిక, నరేష్, మమత, అంజుం ,శ్రీ లక్షిత, సుప్రియా, జోష్ణ, జెస్సి ,శ్రీజ, సుమలత ,లత మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# బహుజన సమాజ్ పార్టీ మక్తల్ అసెంబ్లీ ఆధ్వర్యంలో పండుగల సాయన్న జయంతి




మక్తల్ ప్రతినిధి:-ప్రజా గొంతుక:-08/08/2025 శుక్రవారం ఉదయం 10:00 ప్రాంతంలో మక్తల్ బహుజన సమజ్ పార్టీ అసెంబ్లీ అధ్యక్షుడు కె.వి నరసింహ ఆధ్వర్యంలో ముదిరాజ్ ముద్దుబిడ్డ పండుగల సాయన్న జయంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భహుజన సమాజ్ పార్టీ నారాయణపేట జిల్లా కార్యదర్శి బండారి చంద్రశేఖర్ రావడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బహుజన్ పార్టీ మక్తల్ అసెంబ్లీ అధ్యక్షుడు కెవి నరసింహ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మొట్టమొదటిగా ముదిరాజ్ ముద్దుబిడ్డ యుద్ధ వీరుడు బహుజన వీరుడు పేదల పక్షన నిలబడ్డ వీరుడు పండుగల సాయన్న అంటూ తెలంగాణ రాష్ట్రంలో ఇలాంటి మహనీయుల చరిత్ర కానరాకుండా తుంగలో తొక్కిన ప్రభుత్వాలు నేటికైనా పండుగల సాయన్న ముదిరాజ్ ముద్దుబిడ్డ లాంటి గొప్ప గొప్ప మహనీయుల చరిత్రలు ప్రజలకు తెలిసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అలాగే పండుగల సాయన్న జయంతులు మరియు వర్ధంతిలు ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలనిఈ సందర్భంగా అన్నారు అలాగే ముదిరాజుల ముద్దుబిడ్డ పండుగల సాయన్న చరిత్ర అనేక పాఠ్యపుస్తకాలలో కూడా చేర్చాలని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ మొక్కల అసెంబ్లీ అధ్యక్షుడు కె వి నరసింహ బహుజన సమాజ్ పార్టీ నారాయణపేట జిల్లా కార్యదర్శి బండారి చంద్రశేఖర్ నారాయణపేట జిల్లా మైనార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అమీర్ మక్తల్ అసెంబ్లీ ఇన్చార్జ్ పాలెం వెంకటయ్య అసెంబ్లీ ఉపాధ్యక్షుడు పరుశురాం బహుజన సమాజ్ పార్టీ మక్తల్ అసెంబ్లీ టౌన్ అధ్యక్షుడు లక్ష్మిన్ మీడియా మిత్రులు మరియు చంద్రప్ప తదితరులు పాల్గొని పండుగల సాయన్న జయంతి కార్యక్రమం విజయవంతం చేశారు

## రాబోయే గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా గ్రామం యూనిట్గా వార్డుల వారీగా ఓటర్ల జాబితా మ్యాపింగ్ తయారు చేస్తున్నట్టు



జిల్లాకలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి ఆగస్టు 8) పంచాయతీల్లో ఓటరు జాబితా తయారీమ్యాపింగ్ లో భాగంగా హవేలీ ఘన్పూర్ ఎంపీడీవో కార్యాలయాన్ని కలెక్టర్ సందర్శించారు. వార్డులు వారీగా ఓటర్స్ మ్యాపింగ్ విధానాన్ని సంబంధిత జడ్పీ సీఈఓ ఎల్లయ్యతో కలిసి పరిశీలించి ఇతర వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అన్ని ఎంపీడీవో కార్యాలయాల్లో గ్రామపంచాయతీ ఓటర్ నమోదు మ్యాపింగ్ ప్రక్రియ. ఎంపీడీవోల పర్యవేక్షణలో పంచాయతీ సెక్రెటరీ, కంప్యూటర్ ఆపరేటర్స్ తో పగడ్బందీగా కొనసాగుతుందని చెప్పారు. దీనిలో భాగంగా పంచాయతీ కార్యదర్శులు, బీఎలో వ్లు రూపొందించిన ఓటర్ల జాబితాను టీపోల్ యాప్లో నమోదు చేసేందుకు ప్రతి పంచాయతీకి ప్రత్యేకంగా ఒక లాగిన్ ఐడీ, పాస్వర్డ్నూ అందించారన్నారు. కొత్తగా ఏర్పడిన ఒక్కో పంచాయతీలో ఆరు వార్డులకు తగ్గకుండా ఓటర్లను విభజించాలని అందులోనూ ఒక కుటుంబం ఒక వార్డులోనే ఉండేలా నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య ఎంపీడీవోలు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## దేశభక్తిని బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్త సంకల్పంతో పని చేయాలి

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చదువు రామచంద్రారెడ్డి ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట ఆగస్టు 8 :హనుమకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ ఆధ్వర్యంలో " హరి ఘర్ తిరంగా " కార్యక్రమాన్ని విజయవంతం చేయడం లక్ష్యంగా సన్నాహక సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చదువు హాజరై వారు మాట్లాడుతూ ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసే ఉద్దేశంతో ప్రజల్లో జాతీయ పతాకం పట్ల గౌరవం కల్పించి దేశభక్తిని బలోపేతం చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు "హర్ ఘర్ తిరంగా " కార్యక్రమాన్ని ఆగస్టు 10 నుండి 12వ తేదీల మధ్య నిర్వహించడం జరుగుతుందని దీనికి సంబంధించిన ఏర్పాట్లు ఇప్పటికే పూర్తయ్యాయని ప్రతి గ్రామంలో నుంచి ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు బిజెపి కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రాయరాకుల మొగిలి, కానుగుల నాగరాజు, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పు రాజు, సీనియర్ నాయకులు వనం దేవరాజ్, మండల కార్యదర్శి మేకల సుమన్ ,భూత్ అధ్యక్షులు కడారి చంద్రమౌళి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు సత్వర న్యాయం జరుగుతుంది అనే నమ్మకం, భరోసా కల్పించాలి మంచిర్యాల డీసీపీ భాస్కర్ ఐపిఎస్.,



ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జోన్ దండేపల్లి పోలీస్ స్టేషన్ ను డీసీపీ ఏ. భాస్కర్ ఐపిఎస్. సందర్శించారు. పిటిషన్ లను వాటి రికార్డ్ లను తనిఖీ చేశారు. సిబ్బంది పనితీరు, నమోదు చేయబడిన కేసులలో ప్లాన్ ఆఫ్ యాక్షన్, ప్రజలతో, ఫిర్యాదుదారులతో ఎలా ప్రవర్తిస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ రికార్డ్స్ తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ పరిధి బౌగోలిక పరిస్థితులు, లా అండ్ ఆర్డర్ ఇష్యూస్, గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయనే తదితర అంశాలను ఎస్ఐ ని అడిగి తెలుసుకున్నారు. పోలీస్ అధికారులు సిబ్బంది వివరాలు, వారు చేస్తున్న విధులు, పని తీరు, వారికీ ఏదైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల పిర్యాదుల విషయం లో వెంటనే స్పందించి విచారణ చేపట్టి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలి అన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించి ప్రజల సమస్యలు, పిర్యాదులు తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని, గంజాయి,మత్తు పదార్థాల, పిడియస్ రైస్, గుడుంబా సరఫరా, విక్రయం, అక్రమ రవాణా, సేవించడం వంటి వాటిపై, అసాంఘిక కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచాలని, చట్టం వ్యతిరేకమైన కార్యకలా పాల్పడే వారిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఏసీపీ ఆర్ ప్రకాష్, దండేపల్లి ఎస్ ఐ తైసినద్దీన్ ఉన్నారు.

## వరలక్ష్మి వ్రత శుభాకాంక్షలు తెలియజేసిన... సమతా ప్రకాష్



మహేశ్వరంనియోజకవర్గ ప్రజలను వరలక్ష్మీ అమ్మవారు చల్లగా దీవించాలి మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు సమతా ప్రకాష్ ( ప్రజా గొంతుక ప్రతినిధి ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 8) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం ప్రజల అందరికీ కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు సమత ప్రకాష్ మాట్లాడుతూ...వరలక్ష్మి అమ్మవారు చల్లగా దీవించాలని ప్రతి ఏడాది శ్రావణ మాసంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం రోజు ఈ వ్రత వేడుకను భక్తి శ్రద్ధలతో జరుపుకోవడం ఎంతో సంతోషకరమైన విషయమని అన్నారు. వ్రతం అనేది శ్రేయస్సు మరియు సంపద దేవత అయిన లక్ష్మీ దేవతను దీవించే ఒక పండుగ అని అన్నారు. ప్రధానంగా దక్షిణ భారత దేశంలో వివాహిత మహిళలు ఈ వ్రతాన్ని శ్రావణమాసంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం రోజు ఆచరిస్తారన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# తెలంగాణ తిరుగుబాట్లకు ప్రతీక పండుగ సాయన్న



శంషాబాద్ బస్టాండ్‌లో ఘనంగా జయంతి వేడుకలు ప్రజా పాలనకు పునాదులు వేసిన బహుళజన యోధుడికి ఘన నివాళి శంషాబాద్, ప్రజా గొంతుక తెలంగాణ భూభాగంలో ప్రజా తిరుగుబాట్లకు ప్రేరణగా నిలిచిన మహాయోధుడు పండుగ సాయన్న జయంతి శంషాబాద్ బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహం ప్రాంగణంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో సాయన్న చరిత్రపై వివిధ వక్తలు ప్రసంగించారు.వారు మాట్లాడుతూ, “సాయన్నను కేవలం ధనవంతుల నుంచి దోచుకుని పేదలకు పంచే రాబిన్‌హుడ్‌గా మాత్రమే కాకుండా, నిజాం పాలనను ఎదిరించిన ప్రజా పాలనా దిశలో అడుగులు వేసిన విప్లవ నాయకుడిగా గుర్తించాల్సిన అవసరం ఉంది” అని పేర్కొన్నారు. 1860–1900 మధ్య కాలంలో ఆయన సాగించిన పోరాటం తెలంగాణ భూస్వామ్యాధిపత్య వ్యతిరేక ఉద్యమానికి నిదర్శనమని అన్నారు.నిజాం అధికారి దౌర్జన్యాలకు చుక్కెదురుగాదేశముఖ్‌లు, పటేలు, కరణాలు వంటి ఆధిపత్య వర్గాల దోపిడీకి అడ్డుగోడగా నిలబడి, ప్రజల మద్దతుతో స్వతంత్ర పాలనకు ప్రయత్నించిన నాయకుడు సాయన్న అని గుర్తుచేశారు. ఆధిపత్య వర్గాల కుట్రల వల్ల ఆయన నిజాం అధికారుల చేతిలో మృతి చెందడం బాధాకరమని పేర్కొన్నారు. “ఈయన వీరగాథలను నేటికీ దర్శనం మొగులయ్య వంటి బిక్షుక కళాకారులు 12 మెట్ల కిన్నెరపై ఆలపిస్తూ, ప్రజల గుండెల్లో ఆయనను చిరస్థాయిగా నిలుపుతున్నారు” అని అన్నారు.కార్యక్రమానికి హాజరైన వారు:ఈ కార్యక్రమానికి శంషాబాద్ మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు మెరుగు సురేష్ ముదిరాజ్, మున్సిపల్ చైర్మన్ బొబ్బిలి మనోజ్ ముదిరాజ్ నేతృత్వం వహించారు. ప్రధాన అతిథిగా రంగారెడ్డి జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు బైరమణి మల్లేష్ ముదిరాజ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ యాటకరి సిద్దేశ్వర్ ముదిరాజ్, సిద్ధాంతి సంఘం అధ్యక్షుడు బొబ్బిలి కృష్ణయ్య ముదిరాజ్, 17వ వార్డు కౌన్సిలర్ మేకల వెంకటేష్ ముదిరాజ్ పాల్గొన్నారు.ఇతర ప్రముఖులు: మహేందర్, కుందేళ్ల బిక్షపతి, ఆనంద్, మురళి, రాము, బాబి, బండి రమేష్, జరుకుంది శంకర్, మాలి, రాజు సిద్ధులు, కన్నా, ఎయిర్‌పోర్ట్ సాయి తదితరులు పాల్గొన్నారు.



## సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వ్యవస్థాపక అధిపతి 144వ జయంతికి అనాధలకు బెడ్ షీట్స్ పండ్లు పంపిణీ

ప్రజా గొంతుక న్యూస్ /కాజీపేట ఆగస్టు 8 :హనుమకొండ జిల్లా కాజీపేట మండలంలోని ఫాతిమానగర్ కు లో హౌస్ ఆఫ్ జాయ్ అనాధలు,నిరాశ్రయులకు,కు సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ ఆఫీస్ వారు,సర్ సోరాబ్జి పోచఖానావాలా144వ జన్మదిన వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా వంద మంది అనాధలకు బెడ్ షీట్స్,పండ్లు పంపిణీ చేశారు.అనంతరం వి.కృష్ణ మోహన్ -ప్రాంతీయ అధిపతి.మాట్లాడుతూ సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సిబిఐ)ఒక భారతీయ జాతీయ బ్యాంకు.భారతదేశంలో 1911 సంవత్సరంలో, దేశ స్వాతంత్ర్య పూర్వ,అతిపెద్ద జాతీయ వాణిజ్య బ్యాంకులలో ఒకటి. భారత ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వ శాఖ యాజమాన్యంలో ఉంది. బ్యాంకు ప్రధానకార్యాలయం ముంబై, మహారాష్ట్రలో ఉంది. అన్నారు.ఈ కార్యక్రమంలో హనుమకొండ సెంట్రల్ బ్యాంక్ రీజినల్ ఆఫీస్ వి.కృష్ణ మోహన్ - ప్రాంతీయ అధిపతి,సిఎంలు - ఎం.భాస్కర్,టి.సాయి కుమార్,ఎస్.ఎం ముస్తఫా,అబ్దుల్ కాదర్ షేక్, స్టాఫ్ మెంబర్ - అకాంత్,శ్రీవాస్తవ్,దీప్తి,కె.శెట్టి,సాంబయ్య,విఅన్విత,చంద్రశేఖర్,నర్సింహులు,సుమేధ. తదితరులు పాల్గొన్నారు.

## మహిళల భద్రతకు సంకేతంగా మహేశ్వరం కందుకూర్ పోలీస్ స్టేషన్లలో ఎస్ఎఫ్ఐ రక్షాబంధన్




(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 8) లిఖిత్ కుమార్ ఆధ్వర్యంలో మహేశ్వరం మరియు కందుకూరు పోలీస్ స్టేషన్లలో రక్షాబంధన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కే.వై.ప్రణయ్ హాజరై మాట్లాడుతూ:-నేటి సమాజంలో మహిళలు ఇంకా అణచివేతకు గురవుతున్నారు.వారిని వంటింటికే పరిమితం చేయకుండా సమాన హక్కులు,సమాన గౌరవం కల్పించాలి.మనందరం కలిసి వారి హక్కుల కోసం పోరాడాలి అన్నారు.రాఖీ పండుగ సోదర%-%సోదరీ అనుబంధానికి ప్రతీక అని,ఆ అనుబంధం జీవితాంతం నిలిచేలా చూడాలని ఆయన పిలుపునిచ్చారు.రంగారెడ్డి జిల్లాలో చదువుతున్న ప్రతి ఒక్క విద్యార్థినికి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో కీర్తన, తరుణ్, శ్వేత, శిరీష, రమ్య పాల్గొన్నారు.



## మల్దకల్ ఏపిఎంగా భీంసేన్ నాయుడు

ప్రజా గొంతుక ప్రతినిధి( మల్దకల్) ఆగస్టు8 మండల కేంద్రంలోని మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో ఒకసారి శుక్రవారం నూతన ఏపీఎంగా భీమసేన్ నాయుడు బాధ్యతలు స్వీకరించారు.కొత్త ఏపీఎంకు,ఏపీఎంనరహరి, సీసీలు జయన్న,మల్దకల్,సలోమి,వీరమ్మ,వెంకటేష్,అకౌంటెంట్ సంధ్య,వికలాంగుల సిబ్బంది స్వాగతం పలికారు.ఇక్కడ పనిచేస్తున్న ఏపిఎం నరహరి ధరూర్ మండలానికి బదిలీపై వెళ్లారు.మహిళలకు రుణాలను ఇప్పించి వారి ఆర్థిక అభివృద్ధి కోసం పని చేస్తామన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెరగాలి.

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనకి చేసిన.. స్పెషల్ ఆఫీసర్ ఎల్ రమేష్.తిరుమలాయపాలెం ప్రజా గొంతుక న్యూస్.ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రస వాల సంఖ్య పెరగాలని పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి ఎల్ రమేష్ తెలిపారు. శు క్రవారం.



తిరుమలాయపాలెం మండల కేంద్రం ప్రభుత్వ ప్రాథ మిక ఆర్యోగ కేంద్రాన్ని.ఆయన తనిఖీ చేశారు.ఆసుపత్రి లో అందుతున్న వైద్యసేవలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. గర్భిణుల ఆరోగ్యంపై ప్రత్యే క దృష్టి సారించాలన్నారు.ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స, ప్రసవం చేయించుకునేలా చూడాలని పేర్కొన్నారు.సహజ ప్రసవాలు సంఖ్య పెంచేలా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రక్తపరీక్షలు, మూత్ర, ఇతర పరీక్షలను వేగంగా పూర్తి చేసి తక్షణ రోగనిర్ణయం చేయాలని సూచించారు.ప్రభుత్వ ఆసుపత్రిలో. రోగులకు. మండలం పరిధిలోని గ్రామల ప్రజలు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి. ఈ సంద్భంగా ఆయన తెలిపారు, ప్రభుత్వ ఆసుపత్రిలలో కుక్క కాటు, పాముకాట,కూడా చికిత్సలు ఉన్నాయని . ప్రజలు . సద్వినియోగం చేసుకోవాలీ అని తెలిపారు.ప్రభుత్వ వైద్యాధికారులు.ప్రజలు వెల్లప్పుడూ అందుబాటులో ఉండాలని. సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి ప్రజారోగ్యానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో . ఎంపీడీవో సిలర్ సాహిబ్, మరియు వైద్యాధికారులు సిబ్బంది . తదితరులు పాల్గొన్నారు,




## ఉచితంగా కంటి, గుండె, థైరాయిడ్ పరీక్షలు.

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట అగస్ట్ 8 :హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో తీన్మార్ మల్లన్న టీం మండల అధ్యక్షులు తీన్మార్ జై తన కుమారుడు రిషి వర్ధన్ పుట్టినరోజు సందర్భంగా తీన్మార్ మల్లన్న పొలిటికల్ జెఏసి మరియు లయన్స్ విజన్ క్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ ప్రజలకు ఉచితంగా కంటి, గుండె పరీక్ష బీపీ షుగర్ థైరాయిడ్ పరీక్షలు నిర్వహించారు ఈ పరీక్షలలో అర్హులైన పేషెంట్లకు మెడికవర్ హాస్పిటల్ నందు ఆపరేషన్ చేయడం జరుగుతుందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో ఏవో గంగాజమున, వెటర్నరీ డాక్టర్ సునీల్ ,తీన్మార్ మల్లన్న టీం పొలిటికల్ జేఏసీ సభ్యులు అజిత్ కుమార్, గణేష్, ప్రజ్వల్ సంస్థ సిబ్బంది గౌస్, మానస ,తిరుపతి హాస్పిటల్ వైద్యులు సంతోష్ మరియు లయన్స్ విజన్ క్లబ్ సభ్యులు వెంకన్న ,రాజేష్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సంతోషిమాత టెంపుల్ లో ప్రత్యేక పూజలు,





ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి యువకిషోర్ పటాన్చెరు ఆగస్టు 8,అందరూ బాగుండాలి, అందులో మనం ఉండాలి. పటాన్చెరువు పట్టణంలోని పలు కార్యక్రమాలలో పాల్గొన్న పృథ్వీరాజ్ పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని సాయి గణేష్ కాలనీలో నూతనంగా ప్రారంభించిన జూబిలీ మోటార్ డ్రైవింగ్ స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని, శుభాకాంక్షలు తెలియజేసిన బీఆర్ఎస్ నాయకులు మాదిరి ప్రిథ్వీరాజ్. అనంతరం వరలక్ష్మి వ్రతం సందర్భంగా పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని శ్రీ సంతోషి మాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం మిత్రుడు రాజశేఖర్ ఆధ్వర్యంలో జరిగిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు మాదిరి ప్రిథ్వీరాజ్ భక్తులకు అన్నప్రసాదం వడ్డించారు.

## మహేశ్వరం నియోజకవర్గం లో.. విద్యుత్ సమస్యలు లేకుండా చూడండి..

. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డైనమిక్ లీడర్ దంతోజి నరసింహ చారి (ప్రజా గొంతుక,ప్రతినిధి,మహేశ్వరం,ఆగస్టు 8) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం లో... డైనమిక్ లీడర్ దంతోజి నరసింహ చారి మాట్లాడుతూ...విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ప్రణాళికలతో వ్యవహరించాలని విద్యుత్ శాఖ అధికారులకు తెలియజేస్తూ మహేశ్వరం ఏ ఈ చక్రపాణి కి మరియు కందుకూరు ఏఈ కి ప్రతినిత్యం రాత్రి వేళల్లో నియోజకవర్గంలో ఎక్కడ సమస్య ఉంది అంటూ ఫోన్ కాల్ మీకు వచ్చిన వెంటనే స్పందించవలసిందిగా తెలియజేశారు అదే విధంగా ప్రజలు కూడా సహకరించాలి ఎవరు కూడా వర్షం పడే టైంలో బయటికి రావద్దు మరియు చెట్ల కింద ముఖ్యంగా ఉండరాదు విద్యుత్ స్తంభాల దగ్గరికి ఎవరు కూడా వెళ్లొద్దు ముఖ్యంగా ఇనుప స్తంభాలు ఏవైతే ఉంటావో వాటి దగ్గరికి వెళ్లకుండా దూరంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి ప్రస్తుతం సెలవులో ఉన్న సందర్భంగా ప్రతి ఒక్కరూ పిల్లలని జాగ్రత్తగా చూసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేస్తూ అలాగే నియోజకవర్గంలో ఉన్నటువంటి ఏఈలకు ముఖ్యంగా.. నియోజకవర్గ వ్యాప్తంగా ఎక్కడ ఎలాంటి కరెంటు సమస్య లేకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని తెలియజేశారు



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు   చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం 09 ఆగస్ట్ 2025

## ఆదరణ సేవ ఫౌండేషన్ లో పుట్టినరోజు సందర్భంగా అన్నదానం







ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఆదరణ సేవ ఫౌండేషన్ నందు శాఖముడి రంగారావు శ్రీమతి రమాదేవి కుమారుడు చిరంజీవి వాహిన్ రాఘవ పుట్టినరోజు సందర్భంగా వృద్ధులకి మతిస్థిమితం లేని వారికి కేకు కటింగ్ పండ్లు స్వీట్లు మహోన్నతమైన అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి భోజనం అందజేసిన కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు వాహిన్ రాఘవ కి పుట్టినరోజు శుభాకాంక్షలు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఎల్లప్పుడూ ఆనందంగా ఉండాలని భగవంతుని కోరుకున్నారు.మధిర రెస్క్యూ టీం ఆదరణ ఫౌండేషన్ 9963115303 నిస్సి

## రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేసిన జర్నలిస్టు రమేష్!!



ప్రజా గొంతుక. గద్వాల. ప్రతినిధి జోగులాంబ గద్వాల్ %ు% కేటి దొడ్డి మండల. ప్రజలకు జర్నలిస్ట్ రమేష్ రక్షబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు. దేశవ్యాప్తంగా జరుపుకునే 'రక్షా బంధన్' పండుగ సహోదరత్వానికి ప్రతీకగా నిలుస్తుందని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జీవితాంతం తమకు అండగా వుండాలని ఆడబిడ్డలు తమ అన్నాదమ్ముల్లకు అనురాగంతో చేతికి రక్షా బంధనాన్ని కట్టడం గొప్ప సందర్భంగా జర్నలిస్ట్ రమేష్ రక్షాబంధన్ సాంప్రదాయం భారతీయ జీవన ఔన్నత్యానికి నిదర్శనమని, ప్రజల్లో సోదర, సహోదరత్వాన్ని మరింతగా పెంచుతుందని జర్నలిస్టు రమేష్ ఆకాంక్షించారు.



## ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింట సౌభాగ్యం..

అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ. పేదవారి సొంతింటి కలను నెరవేరుస్తున్న రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం. ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు వేసి మంజూరు పత్రాలు అందజేత. డీసీసీ ఉపాధ్యక్షులు భీంరెడ్డి. కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కులకచర్ల మండల కేంద్రంలో బీసీ కాలనీలో గాదే జయమ్మ వెంకటేష్, కోడిమే నరసమ్మ నూతన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేసి,జెల్లా నరసింహులు బేస్మెంటును పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు. డిసిసి అధ్యక్షులు,పరిగి శాసనసభ్యులు డాక్టర్ టీ.రామ్మోహన్ రెడ్డి ఆదేశానుసారంగా డీసీసీ ఉపాధ్యక్షులు భీంరెడ్డి,ఇందిరమ్మ కమిటీ సభ్యులు సుంకిరెడ్డి కృష్ణారెడ్డి,స్థానిక కాంగ్రెస్ నాయకులుతో కలిసి నిరుపేదలైన అర్హులకు ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు వేసి ప్రొసీడింగ్స్ పత్రాలు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదవారి సొంతింటి కలను నెరవేరుస్తున్న రేవంత్ రెడ్డి హయాంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంకు అదేవిధంగా పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి ఋణపడి ఉంటామని నిరుపేద కుటుంబాలకు చెందిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఆనందం,సత్యనారాయణ,మాజీ సర్పంచ్ జోగు వెంకటయ్య, మార్కెట్ మాజీ చైర్మన్ తుప్పలి వెంకటేశం,జంగం కాశయ్య, ఐలగారి కృష్ణయ్య,గాదె మైపాల్,గుడాల యాదయ్య,కర్రే వినోద్,బండని గోపాల్,తదితరులు ఉన్నారు.

## శిధిలావస్థకు చేరిన బడి పట్టించుకోని అధికారులు



జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం ఆగస్టు 8 ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి గాజుల ప్రభాకర్ గొల్లపెల్లి మండలం బొంకూరు గ్రామంలో గవర్నమెంట్ స్కూల్ శిధిల వ్యవస్థకు చేరినది వర్షాలు పడుతున్నప్పుడు స్లాబ్ లీకేజ్ వాటర్ కారుతున్నాయి పిల్లలు తల్లి దండ్రులు ఎప్పుడూ ఏమి జరుగుతుందో అని భయాందోళనలో చదువు కొనసాగుతున్నది.ప్రాణ నష్టం జరగకముందు ముందస్తు చర్యలు తీసుకుంటే బాగుంటదాని సురమళ్ళ సతీష్ అన్నారు.స్కూలు మరమ్మత్తులు చేయించిన గాని ప్రయోజనం లేకుండా పోయినది ఇప్పుడున్న పరిస్థితులలో గత నాలుగు రోజుల నుంచి అకాల వర్షాలు తుఫానులు కురుస్తున్న సందర్భంలో తల్లిదండ్రులు పిల్లలను సరిగా స్కూలుకు పంపించడం లేదు భయపడుతున్నారు. ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా గవర్నమెంట్ స్కూల్ లకు ఎంతో ప్రాధాన్యత చూపిస్తున్నది విషయం తెలిసిందే మా బొంకూర్ గ్రామంలో తరగతి గదులు బాగాలేక బడి ఆవరణలో స్కూల్ ముందరనే పెద్దమనుషులు ఎప్పుడు పంచాయతీ లు పెట్టడం కూడా పిల్లలకు ఏకగ్రత లేకుండాచేస్తున్నారు టీచర్ ( మహిళ ) వీళ్లకు కూడా చాలా ఇబ్బందిగ ఉంది విద్యార్థుల జీవితాలలో అక్షర జ్ఞానం ఎంతో విలువైనది స్థానిక బడి అనేది గ్రామానికి తలమానికం గా ఉండాలి గత 15 సంవత్సరాలనుండి బడి కట్టిస్తాను నన్ను గెలిపించండి అనే నాయకులే ఉన్నారు కానీ గెలిసాక పట్టించుకునే నాయకుడు ఒక్కడు లేడు ఎప్పటికైనా ప్రభుత్వం మా గ్రామా స్కూల్ ను ఎప్పటికైనా నూతన భవనము కట్టించాలి గ్రామంలో బడి అంటే ఇప్పుడు పెరుగుతున్న మొక్క లాంటిది ఆ మొక్కనే లేకపోతే ఆ గ్రామంలో నిరక్షరాస్యత పెరిగే అవకాశాలు ఉన్నాయి. గతంలో మా గ్రామంలో 7తరగతి వరకు ఉన్న స్కూలు ఇప్పుడు 5.తరగతికి తగ్గినది రోజు రోజుకు తగ్గిపోతున్నారు పిల్లలు. మా గ్రామానికి గవర్నమెంట్ స్కూలు అనేది ఉండాలి చాలా పేద పిల్లలు ఉన్నారు మా గ్రామానికి సంబంధించి స్కూలు కోసమని 10 గుంటల ( భూమి ) స్థలము కూడా కొన్నారు ఉన్నది దయచేసి మాకు బడి కోసము నూతన భవన నిర్మాణానికి కావలసిన సహాయ సహకారాలు ప్రభుత్వం నుంచి మా గ్రామానికి చేయవలసిందిగా సూరమల్ల సతీష్ ఎన్జీవో కోరుకుంటున్నారు.




## తల్లి క్రమ సంబంధం తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్న కేసులో మృతుడి తల్లి రాజేశ్వరి ప్రియుడు తిరుపతి అరెస్ట్

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా నెన్నెల్ మండలం గంగారం గ్రామానికి చెందిన దుర్గి అనిల్ కుమార్ వయస్సు: 22 సం తన తల్లికి పరాయి మగాడితో అక్రమ సంబంధం గురించి తెలిసి మనస్తాపం చెంది గడ్డిమందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడని మృతుడి తండ్రి దుర్గి చిన్నబాపు నెన్నెల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ఆత్మహత్యకు ప్రధాన కారకులైన మృతుడి తల్లి దుర్గి రాజేశ్వరి 42 సంవత్సరాలు ఆమె ప్రియుడు మూదేపల్లి తిరుపతి 54 అవడం గ్రామం ఇద్దరిని అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్ కోసం బెల్లంపల్లి కోర్టు కు హాజరు పరిచినట్టు నెన్నెల్ ఎస్సై తెలియజేసినారు





## మద్దూరులో యూరియా కొరత రైతుల కలత.

మద్దూరు::(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) ఆగస్ట్:08::వ్యవసాయ భూమిలో వేసిన పంటకు యూరియా అవసరము ఉండడంతో, రైతులు ఆగ్రోస్ పిఎసిఎస్ ల వద్ద పడికాపులు కాస్తూ, పనులు మానుకొని వేసిన పంటకు అవసరమగు యూరియా బస్తాల కోసం నానా తంటాలు పడుతున్నారు. యూరియా కోసం రైతులు నిత్యం అరిగోసపడుతున్నారు, సిద్దిపేట జిల్లా మద్దూరు మండల కేంద్రంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం 520 యూరియా బస్తాలు రాగా సంబంధిత గ్రామాలకు చెందిన రైతులు అత్యధిక సంఖ్యలో పెద్ద ఎత్తున తరలి రావడంతో యూరియా బస్తాలు ఇవ్వడానికి సిబ్బందికి ఇబ్బందిగా మారింది. మరియు ఉదయం వచ్చిన రైతులు మధ్యాహ్నం వరకు క్యూలైన్లో నిల్చుని ఉంటే వారి తరువాత వచ్చిన వారికి యూరియా బస్తాలు ఇవ్వడంతో, అలా ఎందుకు ఇస్తున్నారని సిబ్బందిపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేయడంతో, వారు సంబంధిత మద్దూరు పోలీసులకు విషయం తెలియజేయగా అట్టి పోలీసులు అక్కడికి చేరుకొని రైతులను సముదాయించి వారిని క్యూ లైన్ లో నిలుచుండబెట్టి ఒకరి తర్వాత ఒకరు తీసుకోవాలని పేర్కొనడం జరిగింది. మరియు ఒక్కొక్కరికి రెండేసి యూరియా బస్తాలు ఇచ్చారు. ఐదు గంటల్లోనే 520 యూరియా బస్తాలు అన్ని అయిపోవడంతో, ఉదయం నుండి పడి కాపులు కాసిన రైతులు చాలామంది నిరాశ చెందారు. బైట మరికొన్ని ఎరువుల దుకాణాల్లో యూరియా బస్తాతో పాటు ఇతర మందులు కొంటేనే యూరియా ఇస్తున్నారని. ఇంత జరుగుతున్నా అటు ప్రభుత్వం, ఇటు అధికారులు పట్టించుకోవడం లేదని రైతులు వాపోయారు. వానకాలం సీజన్ ప్రారంభమై నెలన్నర కావస్తున్నా భారీ వర్షాలు కురవలేదు. వచ్చి పోయే వానలకు రైతులు విత్తనాలు వేశారు, ప్రస్తుతంలో మక్కజొన్న, పత్తి, వరికి యూరియా అవసరం ఉంటుంది. కానీ ఇలా మొదట్లోనే యూరియా కొరత ఉంటే చివరి వరకు పంట పరిస్థితి ఏంటని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఆ పంటలకు యూరియా అవసరం ఉంటుందని. పై అధికారులు వెంటనే స్పందించి సరిపడా యూరియాను అందించాలని రైతులు కోరుతున్నారు.

## వ్యవసాయ యాంత్రీకరణకు పనిముట్లకై దరఖాస్తుల స్వీకరణ. ఎవో మాధవరెడ్డి.



ప్రజాగొంతుక న్యూస్ గుర్రంపోడు వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా అందుకు కావలసిన పనిముట్లను సబ్సిడీపై పొందడానికి ఆయా గ్రామాల పరిధిలోని ఏఈఓ కి రైతులు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖాధికారి కంచర్ల మాధవ్ రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలో శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ. ఎస్సీ, ఎస్టీ, లతో పాటు ఐదు ఎకరాల లోపు గల జనరల్ రైతులకు 50 శాతం, ఇతరు లకు 40శాతం సబ్సిడీతో పనిముట్లను అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా అందుబాటులో ఉన్న పనిముట్ల వివరాలను ఆయన వెల్లడించారు. బ్యాటరీ, ఫ్రూట్, మాన్యువల్, పంపులు, పవర్ స్ప్రేయర్ లు, రోటవేటర్లు, సీడ్ కమ్ ఫర్టిలైజర్ డ్రిల్లర్లు, గిడిస్క్ హేరో, కల్టివేటర్, ఎంటి ప్లవ్, కేజవీల్, ఒక బండ్ ఫార్మర్, ఒక పిటీ ఓ.ఐండ్ ఫార్మర్, ఒక పవర్ వీడర్, బ్రష్ కటర్లు, ఒక పవర్ టిల్లర్, స్ట్రా బ్యాలెన్సు అందుబాటులో ఉన్నట్లు ఆయన తెలిపారు. అందుబాటులో ఉన్న పనిముట్లను సబ్సిడీపై పొందడానికి రైతులు దరఖాస్తు ఫారంతోపాటు పట్టాదారు పాస్ బుక్, ఒరిజినల్ డీడీ, ఆధార్ కార్డు జిరాక్స్, ట్రాక్టర్ పనిముట్ల కోసం ఆర్ సి. బుక్, ఒక పాస్పోర్ట్ సైజ్ ఫోటోతో ఈనెల 15 లోగా దరఖాస్తులను ఆయా గ్రామాల పరిధిలోని ఏఈఓకి అందజేయాలని ఆయన చెప్పారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## సిట్ విచారణకు హాజరైన బండి,



ప్రజా గుంతకల్ న్యూస్ ప్రతినిధి యువకిషోర్ రామచంద్రపురం ఆగస్టు 8 ఫోన్ టాపింగ్ కేసులో సిట్ విచారణకు హాజరవుతున్న కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ కి సంఘీభావంగా బిజెపి కార్యకర్తలతో మరియు నాయకులు బయలుదేరడం జరిగింది. ఖైరతాబాద్ చౌరస్తా వద్ద హనుమాన్ ఆలయం ను దర్శించుకుని, కార్యకర్తలు నేతలు వెంటరాగా భారీ ర్యాలీగా రాజ్ భవన్ సమీపంలోని దిల్ కుశ గెస్ట్ హౌస్ కు బండి సంజయ్ విచారణకు హాజరవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పటాన్చెరు నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే అంజి రెడ్డి , సంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి, బిజెపి సంగారెడ్డి జిల్లా జిఎస్ మాణిక్ రావు, శ్రీకాంత్, బిజెపి సీనియర్ నాయకులు కంజర్ల కృష్ణమూర్తి, నంద రెడ్డి, శ్రీకాంత్ , శేఖర్ , మాణిక్యం తదితర బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ






# మల్లికార్జున ఎలక్ట్రిషన్స్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ వెన్నాచేడ్

గండీడ్ ఆగస్టు 8 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం వెన్నాచేడ్ గ్రామం,ఎలక్ట్రిషియన్ గా పనిచేస్తున్న ప్రతి ఒక్కరూ యూనియన్ నిబంధనలకు కట్టుబడి అందరూ ఉండాలని కోరుతున్నాము. ఈ యూనియన్ ని మనం అందరం కలిసి నిర్మించుకోవడం జరిగింది.ఇందులో కొంత మంది ని బాధ్యులుగా చేసుకోవడం జరిగింది.అధ్యక్షులు బాగాయపల్లి శంకర్ (వెన్నాచేడ్)ఉపాధ్యక్షులు చల్ల హనుమంతు(వెన్నాచేడ్)ప్రధాన కార్యదర్శి నాన్నగారి గురునాథ్ రెడ్డి (జక్లపల్లి)ఎలక్ట్రీషియన్ యూనియన్ ని చేసుకోవడానికి సహకరించిన మా ఎలక్ట్రీషియన్ సోదరులకు ప్రతి ఒక్కరికీ పేరు పేరున అందరికి ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.



# కాంగ్రెస్ పార్టీ శాసనసభఎన్నికల మేనిఫెస్టోలో ఉద్యమకారులకు ఇచ్చినటువంటి హామీలు వెంటనే అమలు పరచాలి

(నల్లగొండ జిల్లా ప్రతినిధి) షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: ఆగస్టు:08 నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ ఉద్యమకారుల సంఘం ఆధ్వర్యంలో పెద్దలు మాజీ సీఎల్పీ నాయకులు కుందూరు జానారెడ్డి ని కలిసి వినతి పత్రం అందజేసిన ఉద్యమకారులు ఈ సందర్భంగా ఉద్యమకారులను ఉద్దేశించి జానారెడ్డి మాట్లాడుతూ నాగార్జునసాగర్ లో ప్రభుత్వ స్థలాలు ఏమైనా ఉంటే ఉద్యమకారులకు ఇవ్వడానికి ఎలాంటి అభ్యంతరం లేదని లేనిచో వేరే మండలంలోనైనా నాగార్జునసాగర్ నియోజకవర్గంలో ఉన్నటువంటి ఉద్యమకారులకు 250 గజాల స్థలాన్ని తప్పకుండా ఇప్పించే బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు ఉద్యమకారులు తెలిపారు ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కాయితి జానకి రెడ్డి మాజీ కౌన్సిలర్ హిరే కార్ రమేష్ సభావత్ చంద్రమౌళి సిరికొండ మధు చరక యాదగిరి మంగళగిరి వెంకోజీ తదితరులు పాల్గొన్నారు





# వైభవంగా వరలక్ష్మి వ్రత మహోత్సవం

ప్రత్యక్ష ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ ప్రతినిధి రమాపతి రావు ఆగస్టు 8:జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని శ్రీశ్రీశ్రీ లలితాంబిక శక్తిపీఠంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా శ్రీ వరలక్ష్మి వ్రత మహోత్సవం ఘనంగా నిర్వహించబడింది. వరలక్ష్మి వ్రత శుక్రవారాన్ని పురస్కరించుకుని ఉదయం 11:00 గంటలకు శ్రీవిద్య ఉపాసకులు, శక్తిపీఠ స్థాపకులు సద్గురు శ్రీ రామకృష్ణ గురూజీ మాతాజీ ఆధ్వర్యంలో ఈ మహోత్సవం వైభవంగా జరిగింది.శ్రీ లలితా మాతకు 108 మంత్ర జల కలశాలతో అభిషేకం నిర్వహించబడగా,అనంతరం కుంకుమపూజలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు తండోపతండాలుగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని వరలక్ష్మివ్రతాన్ని ఆచరించారు. కార్యక్రమం అంతా భక్తిశ్రద్ధలతో సాగింది.వ్రతం ఆచరించిన భక్తులు తమతో పసుపు,కుంకుమ, గంధం,అక్షింతలు,పూలు, పండ్లు, తమలపాకులు, కలశపు సామాగ్రి తదితరాలను తెచ్చుకొని పాల్గొన్నారు. పూజ అనంతరం అన్నప్రసాదాన్ని అందరికి అందజేసారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు గంగాధర్, సురతాని భాగ్యలక్ష్మి, అనిల్, పద్మ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.




# ఆర్.ఎం.పి,డాక్టర్లు పరిధి దాటి వైద్యం చేస్తే కఠిన చర్యలు తప్పవు రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ మెంబర్ ఎగ్గేనా శ్రీనివాస్

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ పట్టణములో శుక్రవారం రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ మెంబర్ ఆర్ఎంపి, పీఎంపీ క్లినిక్ లను ఆకస్మికంగా తనిఖీ చేశారు క్లినిక్ లో ఉన్న మందులను, ఇంజక్షన్లను,మరియు ల్యాబ్ ని పరిశీలించారు ఆర్ఎంపీలు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని అంతకుమించిన వైద్యం చేయరాదని ఎవరైనా స్తోమతకు మించి వైద్యం చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని వారి లైసెన్సులు రద్దు చేస్తామని హెచ్చరించారు

# హిమాయత్ సాగర్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలంటున్న సి. నారాయణ రెడ్డి జిల్లా యంత్రాంగం పూర్తిగా సన్నద్ధంగా ఉంది %-% కంట్రోల్ రూమ్ ఏర్పాటు సూచనరాజేంద్రనగర్, ఆగస్టు 8 (ప్రజా గొంతుక ):భారీ వర్షాల నేపథ్యంలో హిమాయత్ సాగర్ జలాశయాన్ని జిల్లా కలెక్టర్ సి.



నారాయణ రెడ్డి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. చెరువులో నాలుగు గేట్లను ఎత్తిన నేపథ్యంలో కలెక్టర్ స్వయంగ సందర్శించి నీటి ప్రవాహాన్ని, గేట్ల నిర్వహణను సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "వర్షాల కారణంగా ఎలాంటి ప్రమాదాలు జరగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలి. క్షేత్ర స్థాయిలో పరిస్థితులను తరచుగా పరిశీలిస్తూ అవసరమైన సూచనలు ఇవ్వాలి" అని తెలిపారు. ప్రస్తుతం నాలుగు గేట్ల ద్వారా నీరు దిగువకు విడుదలవుతుండటంతో పరివాహక ప్రాంతాల్లోని పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ప్రజలకు ముందస్తు హెచ్చరికలు %-% కంట్రోల్ రూమ్ ఏర్పాటుకు ఆదేశం,రానున్న రెండు రోజుల్లో ఇంకా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలను తాత్కాలికంగా సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు సిద్ధంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. ఈ ప్రాంతాల్లో తాగునీరు, వైద్యం, విద్యుత్ తదితర సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు.అలానే, ప్రజలకు సమాచారం అందించేందుకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలనీ, సోషల్ మీడియా ద్వారా అవగాహన కల్పించాలనీ సూచించారు. అన్ని శాఖల మధ్య సమన్వయం ఉండేలా చూసి, ప్రజల్లో ఆందోళన కలగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.శేరిలింగంపల్లి %-% షాద్‌నగర్‌లో భారీ వర్షాలు,గురువారం రాత్రి శేరిలింగంపల్లి, షాద్‌నగర్, ఇతర ప్రాంతాల్లో 7 నుంచి 10 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు కావడంతో, ప్రభుత్వం ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణనలోకి తీసుకుందని కలెక్టర్ తెలిపారు. ముఖ్య కార్యదర్శి, జిల్లా మంత్రి ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తున్నారని, జిల్లా యంత్రాంగం కూడా పూర్తిగా అప్రమత్తంగా ఉందన్నారు.ప్రజలకు విజ్ఞప్తి"ప్రజలు అధికారులకు పూర్తి సహకారం అందించాలని, ఎలాంటి ఆందోళన లేకుండా పరిస్థితులను అదుపులో ఉంచేందుకు జిల్లా యంత్రాంగం నిరంతరం పనిచేస్తోంది" అని కలెక్టర్ నారాయణ రెడ్డి స్పష్టం చేశారు.

# టీచర్ల నియామకాల్లోవెయిటేజీ వద్దు

డీఎడ్,బీఎడ్ నిరుద్యోగ సంఘం జిల్లా నాయకులు ఘంటసాల పెంటయ్య.కుల్కచర్ల,ప్రజా గొంతుక న్యూస్: వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో డీఎడ్,బీఎడ్ నిరుద్యోగ సంఘం జిల్లా నాయకులు ఘంటసాల పెంటయ్య.పత్రిక ప్రకటన చేస్తూ ఈ విదంగా అన్నారు.ప్రభుత్వం ఉపాధ్యాయ నియామకాల్లో సర్వ గ్రశిక్ష,కేజీబీవీ టీచర్లకు వెయిటేజీ ఇవ్వాలన్న ఆలోచనను విరమించుకోవాలని డీఎడ్,బీఎడ్ నిరుద్యోగ సంఘాలు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఇది అనాలోచిత నిర్ణయమని,ఇలా వెయిటేజీ ఇవ్వడం నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్ (ఎన్సీటీఈ) నిబంధనలకు విరుద్ధమని అన్నారు.అదేవిధంగా సమగ్రశిక్ష, కేజీబీవీల్లో పనిచేస్తున్న బోధనా సిబ్బందికి డీఎస్సీలో 10 మార్కుల వెయిటేజీ అమలు చేయాలని ప్రభుత్వానికి పాఠశాల విద్యాశాఖ



ప్రతిపాదనలు పంపిన విషయం తెలిసిందే.దీంతో ఈ ప్రతి పాదనను తిరస్కరించాలని డీఎడ్,బీఎడ్ నిరుద్యోగ సంఘం తరుపున వికారాబాద్ జిల్లా నుంచి డిమాండ్ చేయడం జరిగింది.ఇలా వెయిటేజీ ఇస్తూ పోతే కాంట్రాక్ట్ ఉద్యోగులు, విద్యావలంటీర్లు,ప్రీప్రైమరీ టీచర్లు కూడా వెయిటేజీ కావాలం టారని తెలిపారు.వెయిటేజీ అమలుచేస్తే బీఈడీ అభ్యర్థుల పాలిట శాపంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.వెయిటేజీని విరమించుకోకపోతే ఉద్యమానికి సిద్ధమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



# యం పి నిధులతో మంజూరైన సీసీ రోడ్లకు శంకుస్థాపన చేసిన డా. కోట రాంబాబు

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర మండలం నాగవరప్పాడు గ్రామంలో ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి కృషితో ఎంపీ లాడ్స్ నిధుల ద్వారా మంజూరు అయిన సిసి రోడ్డుకు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా కోట రాంబాబు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో బురద లేని అంతర్గత రోడ్లు పూర్తి చేయడమే ధ్యేయంగా పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి ఎంపీ లాడ్స్ ద్వారా రోడ్లుకు నిధులు మంజూరు చేస్తున్నారని ఈ సందర్భంగా వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టాక్స్ చైర్మన్ కటికల సీతారాంరెడ్డి టి ఏ సి మెంబర్ అమరవాది సత్యనారాయణ రెడ్డి గ్రామ మాజీ సర్పంచ్ న్యాయవాది చావలి రామరాజు బాధా కృష్ణారెడ్డి, కపిలవాయి సత్యనారాయణ రాజు అక్కినపల్లి నాగేశ్వరరావు చిలకా సత్యం కాశీ కోటేశ్వరరావు గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు పల్లపోతుల లక్ష్మయ్య, తోక వెంకయ్య కోట అచ్చయ్య భీమనబోయిన సత్యనారాయణ వెంకటనర్సయ్య మోదుగు రాజశేఖర్ మోరుబోయిన కృష్ణ చావలి నాగేశ్వరావు చావలి శ్రీనివాసరావు తోకా రామారావు జింకల ఆంజనేయులు ఆదం పుట్టా జయరాజు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాఖీ పండుగ రోజున...

## ప్రతి ఇంట్లో ఆడపిల్ల ఉండాలి

పండుగ రోజున ఇంట్లో ఆడకూతురు లేకపోతే ఇంట్లో సంబరం లేదుఅక్క చెల్లెలు లేని వారు సొంత భార్యతో రాఖీ కట్టించుకోండినీకు నేను రక్ష...! నువ్వు నాకు రక్ష...! ప్రజా గొంతుక ప్రతినిధి రంగారెడ్డి ఆగస్టు 8 రాష్ట్రవ్యాప్తంగా.... అక్క చెల్లెలు అన్నదమ్ములు ఉన్న ఇంట్లో సంబరాలు చేసుకునే రోజు ఏకైక పండుగ రాఖీ పండుగ.. అన్నా చెల్లెలకి ఎన్ని గొడవలు ఉన్నప్పటికీ కలిసేది ఒకే ఒక్క రోజు రాఖీ పండుగ రోజు ఆ ఒక్కరోజు కూడా ఇంట్లో ఆడకూతురు లేకపోతే ఆ ఇల్లు చీకట్లో ఉన్నట్టుగానే గుర్తింపు.... ఆడపిల్లలు ఉన్న ఇంట్లో వాళ్లకి అన్నలు లేకపోతే వాళ్ళ ఇల్లు కూడా చీకట్లోనే అనుకోకుండా... తమ



తమ ఇండ్లలో ఉండే... మీ యొక్క తల్లి ఉంటే కనుక తల్లితో రాఖీ కట్టించుకోవాలి.... లేదు ఒకవేళ తల్లి లేకపోతే మాత్రం భార్యతో నైనా రాఖీ కట్టించుకోవాలి... భార్య అంటే మనలో సగభాగం... ఒక చెల్లిగా... ఒక అక్కగా.. అన్ని విధాలుగా తనే నా సర్వస్వం అంటూ భార్యతో రాఖీ కట్టించుకోవాలని విజ్ఞప్తి చేస్తూ అక్క చెల్లెలు లేని వాళ్ళు ఏ ఒక్కరూ బాధపడొద్దని.. కోరుకుంటూ.. సీనియర్ జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్



# మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావునుపరామర్శించినమంత్రిసీతక్క

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల ఆగస్టు 8:కాలికి గాయంతో హైదరాబాద్ కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్సాగర్ రావును రాష్ట్ర పంచాయతీరాజ్, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క పరామర్శించారు.ఆసుపత్రికి చేరుకున్న మంత్రి సీతక్క, అక్కడి వైద్యులితో మాట్లాడి ప్రేమ్సాగర్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే ఆయన పూర్తిగా కోలుకొని, మళ్లీ జనాల్లోకి వచ్చి ప్రజాసేవలో చేరాలని ఆకాంక్షించారు. ఆయనకు శీఘ్ర స్వస్థత కలగాలని మంత్రి ఆకాంక్షిస్తూ, పూర్తి సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం 09 ఆగస్ట్ 2025



# గండీడ్ మండలంలో ఘనంగా పండుగసాయన్న జయంతి వేడుకలు

గండీడ్ ఆగస్టు 8 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం తెలంగాణ రాబిన్ హుడ్ పండుగ సాయన్న జయంతి వేడుకలను గండీడ్ మండల కేంద్రంతో పాటు వెన్నచేడ్, పగిడ్యాల,కప్లాపూర్ గ్రామాలలో మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బోయిని గోపాల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం నాయకులు మాట్లాడుతూ నిజాం రాజ్యంలో తిరుగుబాటు చేసి భూస్వాములను,దొరలను ఎదిరించి పేదల ఆకలి తీర్చిన గొప్ప వ్యక్తి పండుగ సాయన్న అని తెలిపారు. ఆయన చేసిన పోరాటాన్ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, ఏ.వి.రాములు, బంటు నర్సప్ప,గిరమోని శ్రీనివాసులు, గిరమోని అంజిలయ్య,బంటు సాయిలు,కేశవులు,శంకరయ్య, గండీడ్ మండలం అంబేద్కర్ సంఘం అధ్యక్షులు వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.




# రౌడీ మూకలపై తగు చర్యలు తీసుకోవాలి : రవికుమార్ యాదవ్

శేరిలింగంపల్లి ప్రతినిధి, ఆగష్టు 08 (ప్రజాగొంతుక) : అమాయక జనాలను బెదిరించి భయభ్రాంతులకు గురి చేస్తున్న రౌడీ మూకలపై తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నియోజకవర్గ ఇన్చార్జ్ రవికుమార్ యాదవ్ డిమాండ్ చేశారు. గత కొన్ని రోజులుగా కొండాపూర్ డివిజన్, అంజయ్య నగర్ కాలనీ లో నివాసముంటున్న రామకృష్ణ అనే వ్యక్తి ఇంటికి కొంత మంది గుర్తుతెలియని వ్యక్తులు వారి స్థలాన్ని ఖాళీ చేయాలని అతి దారుణంగా కొట్టి బెదిరించి వెళ్లారని, పోలీసులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవట్లేదని స్థానిక కాలనీవాసులు తెలియజేయగా అతని వద్దకు వెళ్ళి, ఎవరికి భయపడాల్సిన పనిలేదని మీకు అండగా మేము ఉంటామని ధైర్యం చెప్పి స్థానిక పరిధిలోని సీఐ తో మాట్లాడి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు సాగర్, విండ్, మన్యంకొండ, ఆత్మారాం, రాజేందర్, వెంకటేష్, నరసింహ, ప్రవీణ్, రమేష్ పాల్గొన్నారు.

# కోలన్.సుష్మ మహేందర్ రెడ్డికి డాక్టరేట్ పురస్కారం

రాజకీయ, సేవా రంగాల్లో గణనీయమైన కృషికి గుర్తింపు మహిళా నాయకత్వానికి మరో గౌరవ పతకం శంషాబాద్, ఆగస్టు 9 (ప్రజా గొంతుక): శంషాబాద్ మున్సిపాలిటీ తొలి చైర్‌పర్సన్‌గా సేవలందించిన కోలన్ డాక్టర్ సుష్మ మహేందర్ రెడ్డికి, ఆమె చేసిన విశిష్ట సేవలకు గుర్తింపుగా ప్రతిష్టాత్మక డాక్టరేట్ లభించింది.రాజకీయ రంగంలోనే కాక, సామాజిక సేవలోనూ విశేషంగా కృషి చేసిన ఆమె “సిరి” స్వచ్ఛంద సంస్థ ద్వారా అనాధలు, నిరుపేదలకు అండగా నిలిచారు. ఆసరా లేని



వారికి ఆశగా మారిన శుష్మ రెడ్డి, అనేక సేవా కార్యక్రమాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు.చిరస్మరణీయ సేవలు %-% మహిళా శక్తికి ప్రతీకగా,తన రాజకీయ పాత్రను మరిచి, నారిమణిగా సేవల పరంపరను కొనసాగించిన సుష్మ రెడ్డి, స్వచ్ఛంద రంగంలో చేసిన కృషి వల్లే ఈ గౌరవం లభించిందని అభిప్రాయపడ్డారు. “తనకు లభించిన డాక్టరేట్ ద్వారా నలుగురికి ఆదర్శంగా నిలిచానన్న సంతృప్తి కలుగుతోంది” అని ఆమె హర్షం వ్యక్తం చేశారు.మానవ సేవే మాధవ సేవ,తన సేవా ప్రయాణం ఇతరులకు ప్రేరణగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేసిన శుష్మ మహేందర్ రెడ్డి, “మానవ సేవే మాధవ సేవ” అనే సూత్రంతో మరిన్ని మహిళలు, యువత సామాజిక సేవలోకి రావాలని ఆకాంక్షించారు.

# రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి ప్రతినిధి, ఆగష్టు 08 (ప్రజాగొంతుక) : రాఖీ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ శు భాకాంక్షలు తెలిపారు. దేశవ్యాప్తంగా ప్రజలంతా ఘనంగా జరుపుకునే రక్షాబంధన్ పండుగ సోదరభావానికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. జీవితాంతం తమకు అండగా ఉండాలని ఆడబిడ్డలు తమ అన్నాదమ్ములకు అనురాగంతో చేతికి రాఖీ కట్టడం గొప్ప సాంప్రదాయమని అన్నారు.



ఇది అన్నా చెల్లెల్లు, అక్కా తమ్ముళ్ళు జరుపుకునే మహత్తరమైన ఆత్మీయ పండుగ. రక్షాబంధన్ సంప్రదాయం భారతీయ జీవన ఔన్నత్యానికి నిదర్శనమని, ప్రజలలో సహోదరతత్వాన్ని మరింత పెంచుతుందని ఆయన ఆకాంక్షించారు.



# నూతన సోనీ ఫ్లెక్స్ ప్రింటింగ్ షాప్‌ను ప్రారంభించిన డాక్టర్ తాటికొండ రాజయ్య

ప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి ప్రసాద్:హనుమకొండ జిల్లా: ధర్మసాగర్ మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన సోనీ ఫ్లెక్స్ ప్రింటింగ్ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య రిబ్బన్ కట్ చేసి షాప్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన షాప్ నిర్వాహకులు అనిల్ మరియు వారి కుటుంబ సభ్యులను అభినందించారు. గ్రామస్థాయిలో వృత్తి ఆధారిత ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అభిప్రాయపడ్డారు.కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ గుండ్రెడ్డి రాజేశ్వర్ రెడ్డి, బేరే వీరన్న, సోంపెల్లి కరుణాకర్, కర్ర సోమిరెడ్డి, ఎం.డి. లాల్ జుబేదా, లక్క శ్రీనివాస్, పుట్ట ప్రభాకర్ శ్రీలత, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ ప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఈ నెల రాష్ట్ర నాలుగో మహాసభలు..

గోడ పత్రిక ఆవిష్కరించిన జిల్లా కార్యవర్గ సభ్యులు సిపిఐ రామకృష్ణ శేరిలింగంపల్లి ప్రతినిధి, ఆగష్టు 08 (ప్రజాగొంతుక) : తెలంగాణ రాష్ట్ర నాలుగో మహాసభలు ఈనెల 19 నుండి 22 వరకు మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్, గాజులరామారంలో జరుగు మహాసభల గోడపత్రికను శుక్రవారం శేర్లింగంపల్లి సిపిఐ పార్టీ. కార్యాలయంలో మహాసభల వాల్ పోస్టర్ విడుదల చేసిన జిల్లా కార్యవర్గ సభ్యులు సిపిఐ రామకృష్ణ. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశా స్వాతంత్రం ఉద్యమంలో. నేటి తెలంగాణ ఉద్యమంలో. ఎంతోమంది కమ్యూనిస్టులు ప్రాణాలు పణంగా పెట్టి పోరాడినారన్నారు. ప్రజా సమస్యలు ఉన్నంతవరకు కమ్యూనిస్టు పార్టీ ఉంటుందని, దేశంలోనే 100 సంవత్సరాల నిండిన పార్టీ ఏదైనా ఉంది అంటే, భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఒకటే అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు కె. చందు యాదవ్, శేరిలింగంపల్లి నియోజకవర్గం సహాయ కార్యదర్శి. కే.సుధాకర్, మండల నాయకులు తుపాకుల రాములు, ఎస్.నారాయణ, సురేష్ ముదిరాజ్, రఘు, భాస్కర్, ఎం.వెంకటేష్, కే.కాసి%శీ%, మహిళా కామ్రేడ్ సురేఖ, ఏఐఎస్ఎఫ్ నాయకులు నితీష్ తేజ, దేవేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు





# స్పెషల్ శానిటేషన్ డ్రైవ్

ప్రజాగొంతుక (మెదక్ ఆగస్టు 8) మెదక్ మండలం పాతూరులో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ లో భాగంగా శుక్రవారం రోజు పాతూర్ గ్రామపంచాయతీలో ఇంటింటికి తిరిగి నిలువ ఉన్న నీటిని పారబోయించడం జరిగింది, మరియు కాచి చల్లార్చిన నీటినే తాగవలెనని ప్రజలకు తెలియపరచడం జరిగింది. నీరు నిలువ ఉన్న ప్రదేశాలలో ఆయిల్ బాల్స్ వేయడం జరిగినది, ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మరియు, ఎం ఎల్ హెచ్ పి నవీన్ కుమార్, ఏఎన్ఎం మాధవి పాల్గొనడం జరిగింది.

# ఖబర్దార్ దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి.

టిఎన్జీవోస్ అధ్యక్షులు జేఏసీ చైర్మన్ దొంత నరేందర్ ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి ఆగస్టు 8) కలెక్టరేట్ కార్యాలయం ప్రాంగణంలో భోజన విరామ సమయంలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పై నిరసనలు తెలియజేస్తూ టీఎన్జీవోస్ ఎంప్లాయిస్ యూనియన్ తెలంగాణ నాన్ గెజిటెడ్, గెజిటెడ్, ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ యూనియన్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు ముక్తకంఠంతో నినాదాలు చేశారు.ఈనెల 7వ తేదీన మెదక్ కలెక్టరేట్ కార్యాలయ ధర్నా చౌక్ వద్ద టిఆర్ఎస్ పార్టీ రైతు ధర్నా నిర్వహించారు ఆ సమావేశంలో దుబ్బాక శాసనసభ్యులు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ గారి మీద చేసిన అనుచిత వ్యాఖ్యలను తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ తీవ్రంగా ఖండించింది.ఈ వ్యాఖ్యలకు నిరసనగా ముక్తకంఠంతో ఖండిస్తూ తెలంగాణ ఉద్యోగ జేఏసీ శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయం ప్రాంగణంలో పెద్ద ఎత్తున ఆందోళన చేశారు.. మెదక్ జిల్లా టిఎన్జీవోస్ యూనియన్ అధ్యక్షులు దొంత నరేందర్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రజా సంక్షేమ పథకాల పట్ల జవాబుదారితనం పారదర్శకత లక్ష్యంగా మెదక్ జిల్లాలో ప్రగతి పాలన అందిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ అధికారులు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు వివిధ శాఖల అధికారులతో సమన్వయం చేస్తూ సమిష్టిగా కృషి చేస్తారని అటువంటి సమర్థ వంతమైన పాలన అందిస్తున్న జిల్లా కలెక్టర్ గారి మీద అనుచిత వ్యాఖ్యలు చేయడం సబబు కాదని




తెలిపారు. ఇకముందు ఏ ప్రభుత్వ అధికారికైనా అన్యాయం జరిగితే వారిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే వారికి అండగా మెదక్ జిల్లా తెలంగాణ ఎంప్లాయిస్ జేఏసీ అండగా ఉండటంతో పాటు వారిని రక్షించడం జరుగుతుందన్నారు. రాజకీయాలకతీతంగా ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న ఆ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను చిత్తశుద్ధితో ప్రభుత్వ అధికారులు అమలు చేస్తారన్నారు. మెదక్ జిల్లా ప్రభుత్వ అధికారులు విధుల పట్ల చిత్తశుద్ధి అంకితభావంతో పనిచేస్తారని తెలిపారు. ఇకముందు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు తీసుకుంటామన్నారు,ఈ నిరసన కార్యక్రమంలో జేఏసీ సెక్రెటరీ జనరల్ విటల్, టీఎన్జీవో సెక్రెటరీ రాజ్ కుమార్, క్లాస్ ఫోర్త్ అధ్యక్ష కార్యదర్శులు జలగం ప్రసాద్, రిజ్వాన్ అలీ, ఎస్ టి యు అధ్యక్షులు రాజగోపాల్ గౌడ్, టి టి యు అధ్యక్షులు శివయ్య, టిఎన్జీవో జిల్లా సహాధ్యక్షులు ఇక్బాల్ పాషా, కోశాధికారి చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు ఫజాలుద్దీన్, సంయుక్త కార్యదర్శులు శంకర్, శివాజీ, పంచాయతీ కార్యదర్శుల ఫోరం అధ్యక్షులు జంగం నగేష్, గోపాల్, శ్రీ హర్ష ధనుంజయ్, జిల్లా అధికారులు, పెద్ద ఎత్తున ఉద్యోగులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ






# మెదక్ జిల్లా ప్రజలకురాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు

ప్రజా గొంతుక (మెదక్ ప్రతినిధి ఆగస్టు 8) పవిత్రమైన రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని మెదక్ జిల్లా వాసులందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.ఈ పండుగ అక్కచెల్లెళ్ళు మరియు అన్నాచెల్లెళ్ళ మధ్య అనుబంధాన్ని, రక్షణను, ప్రేమను ప్రతిబింబిస్తుంది.ఈ పర్వదినం ప్రతి కుటుంబానికీ సంతోషం, ఐక్యత, ఆనందం తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నాను.సమాజంలో బంధాలు బలపడేలా చేసే ఈ పండుగను శాంతియుతంగా, ఆనందంగా జరుపుకుందాం.రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు!డి.వి. శ్రీనివాస్ రావు, %ఖ్రూపోలీస్ అధికారి, మెదక్ జిల్లా.



# విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి

విద్యుత్ అధికారులతో షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి సమీక్ష షాద్‌నగర్, ఆగస్టు 9 (మన సాక్షి గొంతుక):నియోజకవర్గం అంతటా విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ముందస్తుగా ప్రణాళికా దృక్పథంతో వ్యవహరించాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు షాద్‌నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విద్యుత్ అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.రైతులకు ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలిఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, “కొంతమంది రైతులు ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ పోల్స్, వైర్ల కోసం ఇబ్బందులు పడుతున్నట్లు తెలియడంతో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారిని కలిసి పెద్ద ఎత్తున ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ సామాగ్రిని మంజూరు చేయించాను. ఇప్పుడు వాటితో వెంటనే సమస్యలు పరిష్కరించాల్సిన అవసరం ఉంది,” అన్నారు.ప్రత్యామ్నాయ ట్రాన్స్‌ఫార్మర్లు సిద్ధంగా ఉంచండిగ్రామాల్లో ట్రాన్స్‌ఫార్మర్ దెబ్బతిన్న పరిస్థితుల్లో వెంటనే రిపేర్డ్ ట్రాన్స్‌ఫార్మర్‌ని బదులుగా అమర్చేందుకు ప్రత్యామ్నాయంగా ట్రాన్స్‌ఫార్మర్లు సిద్ధంగా ఉండాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ సమస్యలు తలెత్తినప్పుడు విద్యుత్ శాఖ సిబ్బంది త్వరగా స్పందించి అందుబాటులో ఉండాలని అన్నారు.కాంగ్రెస్ నాయకులు, విద్యుత్ అధికారుల పాల్గొనడంఈ సమీక్షలో నియోజకవర్గంలోని అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, విద్యుత్ శాఖ డీఈ, ఎడిఈ, ఏఈలు పాల్గొన్నారు. సమస్యల పరిష్కారానికి ప్రతీ ఒక్కరు చొరవ చూపించాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పిలుపునిచ్చారు.



# కన్నుల పండుగ గా వరలక్ష్మి వ్రత పూజలు.

ప్రజా గొంతుక చేర్యాల: పట్టణంలోని అష్టలక్ష్మి దేవాలయంలోని వాయునందన వెల్ఫేర్ సొసైటీ వారి ఆధ్వర్యంలో వరలక్ష్మీ వ్రత పూజలు నిర్వహించారు. మర్మంల రామచంద్ర మూర్తి ఆధ్వర్యంలో కన్నుల పండుగగా పూజలు నిర్వహించారు. ఈ వరలక్ష్మీ వ్రత పూజల్లో దాదాపుగా 200 మందికి పైగా మహిళ భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మర్మంల రామచంద్ర మూర్తి మాట్లాడుతూ శ్రావణమాసంలో వచ్చే రెండవ శుక్రవారం నాడు జరగబోయే వరలక్ష్మీ వ్రతం ప్రతి ఇంటిలో సౌభాగ్యం కలుగజేయాలని ఆడపడుచులు ఈ వ్రతంలో పాల్గొంటారని ఆయన అన్నారు. పూజ అనంతరం ముగిసిన వెంటనే కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో దాదాపుగా 300 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మంచాల కొండయ్య, వీరబత్తిని ఉపేందర్, ఇలిటం పెంటయ్య,కిరణ్ కుమార్, చెన్నూరి కమలహాసన్, గర్దాస్ మధు, తేరాల రాజు, తాటి సాయికృష్ణ, వీరబత్తిని లోకేష్, పిట్టల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాభద్రత పోలీసు బాధ్యత”



ప్రజాగొంతుక,చౌడాపూర్:మహబూబ్ నగర్ జిల్లా పోలీస్ జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్ ఆదేశాల మేరకు నవాబ్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని మరికల్ గ్రామంలో శుక్రవారం ప్రజాభద్రత%-%పోలీసు బాధ్యత కార్యక్రమం నవాబ్ పేట ఎస్సై విక్రమ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు,యువకులు,విద్యార్థులను ఉద్దేశించి నవాబ్ పేట ఎస్ఐ విక్రమ్ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు అలవాటు పడి తమ విలువైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సూచించారు.అనుమానితులెవరైనా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అం దించాలని సూచించారు.స్కూళ్ళు,కాలేజీలు గ్రామాలు, పట్టణాలు,మారుమూల ప్రాంతాలలోని ప్రజలకు పోలీసు సేవలను మరింత చేరువ చేయడం,చట్టాలపై అవగాహన కల్పించడం,నేరాల నివారణకు ప్రజలను చైతన్యవంతం చేయడం వంటి అంశాలపై వివరంగా వెల్లడించారు.పోలీసుల ఉనికి మీ భద్రత కోసం చట్టపరంగా జీవించే వారు భయపడాల్సిన అవసరం లేదు.వర్గాలుగా విడిపోయి గొడవలు పెట్టడం సమాజ అభివృద్ధికి ఆటంకం.అలాంటి అసాంఘిక శక్తులను కట్టడి చేయడంలో పోలీసులు అహర్నిశలు పనిచేస్తూనే ఉన్నారు.రౌడీషీటర్లు, సస్పెక్ట్ షీటర్లు అన్నివేళలా పోలీసు రికార్డులో ఉంటారు %-% ఇది జీవితాంతం మచ్చ.వారికే కాదు వారి తదనంతరం వారసులకు కూడా,ఎన్నికల సమయంలో గందరగోళం సృష్టించే వారిపై కఠిన చర్యలు %-% బైండోవర్లు తప్పవు.ఏదైనా కేసుల్లో ఇరుక్కుంటే ఉద్యోగాలు,పాస్‌పోర్ట్,విదేశీ అవకాశాలపై ప్రతికూల ప్రభావం పడుతుంది.అలాంటి వారికి ఇంటా బయట కనీస మర్యాదలు విలువలు లేకుండా పోతాయి.మహిళల పట్ల గౌరవం తప్పనిసరి %-% వేధింపులపై శిక్షలు తీవ్రంగా ఉంటాయి.ముఖ్యంగా బాలికలు చదువుకునే వయసులో ప్రేమలు పెళ్ళిళ్ళు అని మోహ వ్యామొహాలకు లోనై చిన్న చిన్న ఆకర్షణలకు గురై విలువైన జీవితాన్ని, భవిష్యత్తును పాడుచేసుకోవద్దని అన్నారు.మహిళలు విధ్యారినులపై ఎవరైనా వేధింపులకు పాల్పడితే షిటీమ్ కొండంత అండగా ఉంటుంది.సమాచారం ఇచ్చి సహాయం పొందండి అన్నారు.బాధిత బాలికలకు మహిళలకు భరోసా,సఖీ సెంటర్ల ద్వారా మానసిక స్థైర్యాన్ని కల్పిస్తున్నాము.సైబర్ మోసాలకు లొంగకండి,ఆశలకు బలి కాకండి.ఒకవేళ సైబర్ మోసానికి గురై నష్టపోయినప్పుడు సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 సంప్రదించి సహాయం పొందండి అన్నారు.డ్రగ్స్, గంజాయి, మద్యం, పేకాట %-% ఇవి జీవితాలను నాశనం చేస్తాయి.డ్రగ్స్ గంజాయి వంటి మత్తు పదార్థాల తయారీ సరఫరా వినియోగం ఎక్కడైనా జరుగుతుంటే పోలీసులకు సమాచారం ఇవ్వండి.సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతాము.మత్తు పదార్థాలు మాదకద్రవ్యాలకు అలవాటైన బాధితుల వివరాలు తెలియపరచిన యెడల డీ అడిక్షన్ సెంటర్ల ద్వారా చికిత్స అందించి తిరిగి మామూలు స్థితికి వచ్చేటట్లు చేస్తున్నాము.రోడ్డు భద్రత పాటించాలి %-% మద్యం సేవించి వాహనాలు నడపకండి.ప్రభుత్వ పథకాలను దుర్వినియోగం చేయరాదు.అక్రమ రేషన్ వ్యాపారాలు నేరమే.యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి,వారికి పెద్దలు ఆదర్శంగా ఉండి మహబూబ్ నగర్ జిల్లాను నేర రహిత జిల్లాగా మార్చాలన్న జిల్లా ఎస్పీ శ్రీమతి డి.జానికి ఐపీఎస్‌సంకల్పాన్ని నెరవేర్చాలని వివరించారు.ప్రజలతో పోలీసుల భాగస్వామ్యం ద్వారా సమాజ శాంతి భద్రతలు మెరుగుపడతాయని,సమస్యలు ఉన్నచో నిర్భయంగా పోలీసులను ఆశ్రయించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నవాబ్ పేట పోలీస్ స్టేషన్ సిబ్బంది,మహిళా పోలీస్ స్టేషన్ ఎస్సై సుజాత,గ్రామ ప్రజలు యువకులు,మహిళలు,విద్యార్థులుసురక్ష పోలీసు కళాబృందం సభ్యులు డి.రాములు, బి.జగదీశ్, బాలరాజుఎహెచ్ టియూ ప్రసాద్,షి టీమ్ సభ్యులు రఘు తదితరులు పాల్గొన్నారు.



# నల్గొండ తోపుల మైసమ్మ కు ప్రత్యేక పూజలు నిర్వహించిన మహిళలు



(నల్లగొండ జిల్లా ప్రతినిధి) షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: ఆగస్టు: 08నల్గొండ తోపుల మైసమ్మ కు ప్రత్యేక పూజలు నిర్వహించిన మహిళలు పూజలు శ్రావణమాసం మూడవ శుక్రవారం సందర్భంగాలైన్ వాడిలోని మహిళలు చీరలు సారెలు వాయినాలతో ఊరేగింపుతో వచ్చితోపుల మైసమ్మ దేవాలయంలోని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి సమర్పించారు. ఈ కార్యక్రమంలో మొలకల ముత్యాలు, సుజాత, రతన్ కుమార్,ఝాన్సీ,మోహిని, పందిరి లక్ష్మి,రేవతి,సునీత, యాదయ్య తదితరులు పాల్గొన్నారు

# గలగల పారే గోదారి నీళ్లు తెచ్చిన ఎమ్మెల్యే

## అన్ని చెరువులు నింపకపోతే నీళ్ల కోసం పాదయాత్ర చేస్తాం...



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ నియోజకవర్గ రైతుల నీటి కష్టాలను చూసి అధికారులతో, మంత్రులతో మాట్లాడి తపాస్పల్లి డ్యామును



నీళ్లతో నింపింది ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అని రైతు బంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తపాస్పల్లి డ్యాము నిండితే కాంగ్రెస్ నాయకులు ఫోటోలు దిగడం తప్ప ఆ నీళ్లు ఏ గ్రామాల్లో వెళ్తున్నాయి ఎంతవరకు చేరుతున్నాయి అనే విషయాన్ని పట్టించుకునే నాధుడే లేదని అన్నారు. నాగిరెడ్డిపల్లి గ్రామానికి పైపులైన్ ఏర్వాల్ ద్వారా నీళ్లను తరలించడం జరుగుతుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లారాజేశ్వర్ రెడ్డికి నాగిరెడ్డిపల్లి గ్రామం తరపున ప్రత్యేక ధన్యవాదాలు అని అన్నారు. ఎమ్మెల్యే పల్లా లేకపోతే మా గ్రామానికి నీళ్లు వచ్చేదే కాదని, రెండు సంవత్సరాలుగా గోదావరి పారుతున్న నీటిని విడుదల చేయక మోటర్లు రిపేర్ అవుతున్నాయని సాకు చెబుతున్నారని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వంలో గలగల పారే గోదారి నీళ్లను చూసాము తప్ప బీడు భూములను చూసిన రోజే లేదని అన్నారు. నీళ్ల పంపింగ్ పూర్తిస్థాయిలో విడుదల చేసి చెరువులు, కుంటలు నింపకపోతే తెలంగాణ ఉద్యమం చేసినట్టు నీళ్ల కోసం పాదయాత్ర నిర్వహిస్తామని హెచ్చరించారు. రైతుల పక్షాన నిలబడి పోరాటాలు చేస్తామని అన్నారు. రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ తాతిరెడ్డి భవాని శశిధర్ రెడ్డి ,గొల్లపల్లి యాదగిరి, కర్రే మహేష్, శ్రీరాముల కిష్టయ్య, బోడికే కృష్ణ, చేట్కూరి రాజు, మట్టెల బాలరాజు, కుక్కల బాలకిషన్, గొల్లపల్లి సుమన్, వెల్దండ రవి,నాగిరెడ్డిపల్లి టీఆర్ఎస్ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

